

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 204



గురువారం 29-10-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు : 8 పైసలు

లాభార్జనపరులు, అక్రమ నిలవదారుల పైచర్యకు ఆర్డినెన్స్ సిద్ధం

జాతీయ అభివృద్ధి మండలి రెండవ రోజు సభలో ప్రధాని శాస్త్రి ప్రకటన

"ఆహార సమస్య ప్రజల జీవన్మరణాలకు సంబంధించినది : ఇందులో శపథాలకు స్థానం లేదు"

న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :

అత్యవసర వస్తువులను దొంగతనంగా నిల్వపోసి దాచే వాళ్లను, అక్రమలాభాలను ఆర్జించే వాళ్లను అరికట్టేందుకు, శిక్షించేందుకు కేంద్రప్రభుత్వం ఒక ఆర్డినెన్సును సిద్ధంచేస్తున్నట్లు ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి నేడు రాష్ట్రముఖ్యమంత్రులకు తెలిపినట్లు తెలుస్తున్నది.

ఇప్పటికి రెండురోజులుగా జరుగుతున్న జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో ముగింపు ఉపన్యాసం ఇస్తూ, "ఆహారం ప్రజలకు జీవన్మరణాలతో సంబంధించిన విషయం. ఇటువంటి విషయంలో చేతులుముడుచు కూర్చోలేము, అదృష్టానికి పరిస్థితిని వదిలిపెట్టలేము" అని గూడా ప్రధానమంత్రి అన్నారని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో ప్రధానమంత్రి అంతర్జాతీయ పరిస్థితినిగూర్చి గూడా ప్రస్తావించారని, ఆ పరిస్థితి త్వరితగతిని మారుతున్నదని, కాబట్టి రాష్ట్రాలు, కేంద్రముల సమన్వయంతనతో వ్యవహరించవలసి వున్నదనీ దేశం ఐకమత్యంతో నుసంయోజితమై వున్నదన్న అభిప్రాయం అందరిలో ఏర్పడేట్లు చేయవలసి వున్నదని ఆయన విశదంచేశారని తెలిసింది.

కేంద్రాన్ని అదికావాలి, ఇది కావాలి అని ఎక్కువగా కోరవద్దని శ్రీ శాస్త్రి రాష్ట్రాలను కోరారని, రాష్ట్రాలు పెద్ద పెద్ద ప్రణాళికల కోసం పట్టు బట్టరాదని సూచించారనికూడా తెలియవచ్చింది.

విజ్ఞానశాస్త్రము, సాంకేతిక విజ్ఞానములను గురించి మాట్లాడుతూ, అవి ముఖ్యమైనవే అని, దేశంయొక్క అభివృద్ధికోసం వాటిని ఉపయోగించుకోవలసి వున్నదని, అయితే ఆ మోజులోపడి "స్వదేశీ" భావనను, తత్వాన్ని విస్మరించడం ఎంతమాత్రం తగదని శ్రీ శాస్త్రి హెచ్చరించారు.

మండలి సమావేశం సమాప్తి
ఐదు ఉపసంఘాల నియామకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28 : నాలుగవ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన నివేదికను చర్చించడం పూర్తి అవడంతో జాతీయ అభివృద్ధిమండలి సమావేశం ఇవాళ ఆఖరైంది.

నాలుగవ ప్రణాళిక పరిమాణానికి ప్రణాళికలక్ష్యాలను స్థూలంగా ఆమోదించడంతో పాటు నివేదికలోని వివిధ అంశాలను పరిశీలించడానికి ఐదు ఉపసంఘాలను ఈ మండలి నియమించింది.

తిరిగి జాతీయ అభివృద్ధిమండలి సమావేశం ఎప్పుడు జరిగేదీ తేదీ నిర్ణయంకాలేదు.

ఉపసంఘాల సమావేశాలకు ప్రణాళిక సంఘం తేదీ నిర్ణయిస్తుంది. ఈ ఉపసంఘములో ఒకటి ప్రణాళికకు కావలసిన ద్రవ్యాధారాల విషయం ప్రణాళికకు సంబంధించి కేంద్రానికి రాష్ట్రాలకుమధ్య ఉండవల్సిన సంబంధం పరిశీలిస్తుంది.

మద్రాసుకు బేషరతీ రేషనింగు
కుటుంబపు కార్డులద్వారా బియ్యం సప్లయి

న్యూఢిల్లీ, అక్టోబరు 27: మద్రాసులోనూ, ఇతర పట్నాలలోనూ చట్టబద్ధమైన రేషనింగును ప్రవేశపెట్టటానికి తమ ప్రభుత్వం సిద్ధంగాలేదనీ బేషరతీ రేషనింగును ప్రవేశపెట్టటానికి మాత్రము సిద్ధంగా వున్నదనీ మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ. భక్తవత్సలం నేడిక్కడ తెలియజేశారు.

ముందు మద్రాసు నగరంలోనూ, శివార్లలోనూ వెంటనే బేషరతీ రేషనింగును ప్రవేశపెడతారనీ, దరిమిలాను మదురై, కోయంబత్తూరు మొదలైన చోట్లకూడా పెడతారనీ అయన చెప్పారు

ఈ పద్ధతిక్రింద నగరంలో అన్ని కుటుంబాలకూ కుటుంబపు కార్డులు ఇస్తారు. 8 నెమ్మదికి బియ్యం. 4 జొన్నుల గోధుమ కార్డులపై ఇచ్చేర్పాటు చేస్తారు.

న్యూఢిల్లీ, అక్టో 27: సుస్థిరమైన సంపదలో మేనేజింగు ఏజెన్సీ పద్ధతిని క్రమంగా [illegible] సంపదలో దోర్డు, ఆలోచించాలని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చేయకూడదా అన్నారు.

వరదబాధితులకు అదనపు సహాయం మంజూరు
పల్లపుప్రాంతాల నివాసులకు వేరే స్థలాలు : జిల్లాలవారీగా కేటాయింపు వివరాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 27 రాష్ట్రంలో వరదబాధితులకు సహాయంగా మరికొన్ని మొత్తాలను ప్రభుత్వం మంజూరుచేసింది. దీనితో మొత్తం రు. 9½ లక్షలయింది. ఇదివరలో పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, మహబూబ్ నగరు కలెక్టర్లకు కొంత మొత్తాలను కేటాయించడం జరిగింది వారు సమర్పించిన నివేదికలను పరిశీలించాక ప్రభుత్వం ఈ అదనపు మొత్తాలను మంజూరు చేసింది

కృష్ణా రు 3 లక్షలు, గుంటూరు రు 150 వేలు, వ. గో. రు 175 వేలు, మహబూబ్‌నగరు రు 325 వేలు.

వరదలలో ప్రాణాలుగోల్పోయినవారి కుటుంబీకులకు పరిహారంక్రింద దిగువ మొత్తాలను కూడా మంజూరుచేసింది.

కృష్ణా రు 1000, వ. గో. రు 600, గుంటూరు రు 15 వేలు, మహబూబ్‌నగరు రు 4500.

ఇవిగాక వరదలు అగ్గినవెంటనే బాధిత కుటుంబాలకు ఉచితంగా ఆహారధాన్యాల పంపిణీక్రింద మరికొంత ఖర్చును మంజూరు చేసింది.

కృష్ణా రు 85 వేలు, గుంటూరు రు 50 వేలు, మహబూబ్‌నగరు రు 25 వేలు, వ. గో. రు 5 వేలు.

తరుచు వరదలకు మునిగిపోయే వల్లపు ప్రాంతాలవానులకు వేరే స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇందుకు దిగువ కేటాయింపులు చేసింది.

వ.గో. రు 5 లక్షలు, గుంటూరు రు 5 లక్షలు, కృష్ణా రు 5 లక్షలు, మహబూబ్ నగరు రు 20 వేలు.

వర్షాలు వరదలుమూలంగా దెబ్బతిన్న గ్రామసాదిరుల మరమ్మతుకు ఆయా జిల్లాల కలెక్టర్లకు దిగువవిధంగా ఖర్చును అనుమతించింది.

వ.గో. రు 5 వేలు, గుంటూరు రు 50 వేలు.

పశువధ్వం జరిగిన సందర్భాలలో సబ్సిడీ, తక్కావి ఋణాలు క్రింది విధంగా ఇవ్వాలని ఆదేశించింది.

ఐదెకరాలలోపు మాగాణి లేక పదెకరాలలోపు మెట్టగలవారికి గరిష్ట మొత్తంగా రు 500, ఇందులో సగం ఋణం, సగం సబ్సిడీ.

పదెకరాలు మాగాణి పదెకరాలు మెట్టమించి వున్నవారికి ఋణంగా మాత్రమే రు 500 వరకు ఇస్తారు.

ఇందునిమిత్తం ప్రభుత్వం గుంటూరు జిల్లాకు రు 1 లక్ష, కృష్ణాజిల్లాకు రు 15 వేలు కేటాయించింది.

1965-66 బడ్జెటుకు యునెస్కో ఆమోదం

పారిస్, అక్టోబర్ 27: పాశ్చాత్యదేశాలలో నాలుగు పెద్దదేశాలు గట్టిఆక్షేపణ తెల్పినప్పటికి యునెస్కో సర్వసమావేశం నేడు 1965-66 సంవత్సరానికి4,89,25,000 డాలర్లు (సుమారు 1,74,80,000 స్టెర్లింగు రూపాయలు) ఖర్చుమీద బడ్జెటుకు అనుకూలంగా వోటుచేసింది.

సివిల్ సప్లయిల డైరెక్టరుకు అధికారం

హైదరాబాద్, అక్టోబర్ 27 : దక్షిణ రాష్ట్రాల బియ్యం ఎగుమతిని కంట్రోలు పుతర్వు క్లాజు 3 క్రింద పర్మిట్లు ఇచ్చే అధికారాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము పౌర సరఫరాల డైరెక్టరుకు ఇచ్చింది.

క్లాజు 4 సబ్‌క్లాజు (4) క్రింద పర్మిట్లు ఇచ్చేందుకుగాను ప్రభుత్వము వారి వారి అధికార ప్రాంతాలలో జిల్లా సప్లయి ఆఫీసర్లను, తాలూకా సప్లయి ఆఫీసర్లను నియమించారు. అయితే తాలూకా సప్లయి ఆఫీసరు ఇచ్చే పర్మిట్ 5 క్వింటాళ్ళుకుమించి వుండకూడదు.

విద్యార్థులప్రదర్శనలవల్లఒరిస్సా కళాశాలల మూసివేత
విద్యాశాఖాధికారి ప్రకటన : ప్రైవేట్ కాలేజీలకుకూడా ఉత్తర్వు వర్తింపు

కటక్, అక్టోబరు 28 :

విద్యార్థుల సత్యాగ్రహం ఫలితంగా ఒరిస్సాలో కొన్ని చోట్ల ప్రభుత్వ కళాశాలలు నిరవధికంగా మూసివేయబడుతున్నాయి. ప్రైవేటు కళాశాలలు గూడా ఇదే పద్ధతిని అనుసరించవచ్చునని తెలుస్తున్నది.

రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు (పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్) డా. మిశ్రా, కటక్‌లోను, భువనేశ్వరంలోను వున్న ప్రభుత్వకళాశాలలను నిరవధికంగా మూసివేయవలసిందిగా తమ అదేశాలు పంపాము అని పి. టి. ఐ. కి తెలియజేశారు.

పూరీలోను, బ్రాంగిర్‌లోను వున్న ప్రభుత్వకళాశాలలకు గూడా ఇటువంటి అదేశాలే వెళ్లాయన్నారు.

నిన్నటిరోజున పోలీసులు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్న 67 మంది విద్యార్థులను—అంతా 12 ఏళ్ల లోపువాళ్ళు అలెస్టు చేశారు.

భారత్-శ్రీలంకచర్చలు తిరిగి ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: సింహళ భారతీయుల భవితవ్యాన్ని గూర్చి నేటి మధ్యాహ్నం అధికారస్థాయిలో తిరిగి భారత్ సింహళ ప్రతినిధులు చర్చలను సాగించారు.

అధినేతల స్థాయిలో తుదిదశకు చర్చలని భావింపబడుతున్న చర్చల నిమిత్తం ఉభయ దేశాల ప్రధానులు నేటి మధ్యాహ్నం సమావేశం కావలసిఉన్నది.



ఆహారపరిస్థితిపై ముఖ్యమంత్రుల సమావేశం విజ్ఞానభవన్‌లో 26 ఉదయం ప్రారంభమయింది. ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి ప్రసంగించిన ఈ సమావేశంలో శ్రీ నందా, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ అశోక్ మెహతా కూడా పాల్గొన్నారు.

ప్రణాళిక కార్యక్రమాల సమగ్ర పరిశీలనకు నాలుగు ఉపసంఘాలు
ప్రధాని సూచనకు జాతీయ అభివృద్ధిమండలి సమ్మతి: రెండింటిలో ఆంధ్రకు స్థానం

న్యూఢిల్లీ, అక్టోబరు 27 :

చతుర్థ ప్రణాళిక నిధులగురించి, ప్రణాళికాకాలంలో వ్యవసాయం, విద్యుచ్ఛక్తి, రవాణా, పారిశ్రామిక రంగాలలో సాధించదగు అభివృద్ధి గురించి, సంఘ సేవా కార్యక్రమాలు గురించి పరిశీలనలు జరిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రులు లేదా వారి ప్రతినిధులతో నాలుగు ఉపసంఘములను ఏర్పాటుచెయ్యాలని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చేసిన సూచనను నేడు జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించింది.

వ్యవసాయ ఉప సంఘం, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, రవాణా, ఉపసంఘం ఈ రెండింటిలోను ఆంధ్రప్రదేశ్‌కు స్థానమివ్వబడింది.

నాలుగు ఉపసంఘముల సభ్యత్వ రాష్ట్రాల వివరమిది:

వ్యవసాయం: ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, మధ్యప్రదేశ్, బీహార్, మైసూర్, ఒరిస్సా.

నీటిపారుదల: రాజస్థాన్, అస్సాం, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మద్రాసు, మహారాష్ట్ర.

పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, రవాణా—ఆంధ్రప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా, బీహార్, పంజాబ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, గుజరాత్, కేరళ, ఉత్తరప్రదేశ్.

సంఘ సేవాకార్యక్రమాలు: గుజరాత్, రాజస్థాన్, మద్రాసు, బీహార్, పశ్చిమ బెంగాల్.

రాష్ట్రాల ముఖ్యమంత్రులతోకూడినజాతీయ అభివృద్ధిమండలి నేడు, ప్రణాళికాసంఘం ప్రతిపాదించిన చతుర్థపంచవర్ష ప్రణాళిక ప్రమాణం, లక్ష్యాలు, విధానములను మొత్తం మీద ఆమోదించింది.

ప్రణాళికకు మొత్తంపెట్టుబడి 21,000 కోట్ల మొదలు 22,500 కోట్ల వరకు అవసరమై వుంటుందని, అర్థికాభ్యుదయం 1966-71 లో నూటికి దాదాపు 6.5 వంతులు వుంటుందని అంచనావేశారు.

ప్రణాళికప్రమాణం, లక్ష్యాలు, విధానములు, ప్రాధాన్యములు నిధి వినియోగ పద్ధతులు, ప్రణాళికనిర్వహణ సూత్రములు మొదలైన విషయములపై నేడు జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో జరిగినచర్చలో తొమ్మిదిరాష్ట్రాల ముఖ్యమంత్రులు, మధ్యప్రదేశ్ ఆర్థికమంత్రి పాల్గొన్నారు.

రంగ కార్యక్రమములకు సంబంధించిన ఉపసంఘం పెట్టుబడులలో స్వల్పమైన మార్పులుగురించి, ప్రమాణముగురించి లేదా ప్రాధాన్య క్రమముగురించి కొన్ని సూచనలు చెయ్యవచ్చు.

చతుర్థప్రణాళికకు రాష్ట్రాలు నిధులు సమకూర్చుకొనడం గురించి, రాష్ట్రాలకు కేంద్రానికి మధ్యకల అర్థిక సంబంధాలు గురించి నేడు ప్రధానంగా చర్చించారు.

కేంద్ర, రాష్ట్రముల కేటాయింపులకు ప్రతిపదికలు గురించి, సహాయ విధానము గురించి చర్చించేందుకు మండలి ప్రత్యేకసమావేశం తదనంతరం ఏర్పాటు చెయ్యబడుతుంది. కేంద్ర రాష్ట్రములమధ్య ప్రస్తుతంవున్న ఆర్థికపు ఏర్పాట్లు సడలింపు అవసరమని కొందరు ముఖ్యమంత్రులు సూచించారు.

నిధులూ మరింత హెచ్చుగా సమకూర్చుకొవడంలో రాష్ట్రములపైకల బాధ్యతలను గురించి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ అశోక్‌మెహతా, శ్రీ టి. టి. కృష్ణమాచారి వక్కాణించారు.

2500 కొట్లు మొదలు 3000 కోట్లు వరకు అదనపునిధులు సేకరించాలనే అర్థిక మంత్రి సూచనపై ముఖ్యమంత్రులు సూటిగా వ్యాఖ్య చెయ్యకపోయినప్పటికీ కేంద్రం ఈవరకేయిచ్చిన పెద్దమొత్తం ఋణాలను పడ్డితో సహా చెల్లించవలసి వున్నందున, ఈ వరకే పామీలయిచ్చిన వాటిపై గోలెడంత వ్యయం చెయ్యవలసి వున్నందున అదనపు సంపదకు ఆస్కారం చాలా తక్కువని వారు (రాష్ట్రాల ముఖ్యమంత్రులు) అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను కేంద్రం పెట్టుబడులు పెట్టడం గురించి, వివిధ రాష్ట్రాలకు సంబంధించిన విద్యుచ్ఛక్తి పథకాల అమలుగురించి చెయ్యబడిన ప్రతిపాదనకు ముఖ్యమంత్రులు తమ సుముఖత తెల్పినట్లు తెలుస్తున్నది. అయితే వివరాలపై చర్చిమట్టుకు జరగలేదని తెలుస్తున్నది.

ప్రణాళికాసంఘం ప్రాథమికపు నివేదికలో వివిధ రంగములకు ప్రత్యేకింపులు గురించి ప్రతిపాదనలు కలవు. అవి నేటి చర్చలో ప్రస్తావనకు రాగా ఇరిగేషన్: విద్యుచ్ఛక్తి, రోడ్డు రవాణా, పరిశ్రమలు—వీటికి పెట్టుబడులు హెచ్చించాలని ఉత్పత్తికి ఇవి ప్రధాన రంగములని కొందరు ముఖ్యమంత్రులు వాక్రుచ్చారు. సంఘ సేవా కార్యక్రమములను పెట్టుబడులు తగ్గించినా పైవాటికి పెంచవలెనని ఒకరిద్దరు ముఖ్యమంత్రులు వాక్రుచ్చినారట.

గ్రామాలలో నీటి సదుపాయాల అవశ్యకత గురించి, కొన్నిరాష్ట్రాలలో వెనుకబడిన ప్రాంతాలకు సహాయంగురించి కొందరు ముఖ్యమంత్రులు ప్రస్తావించారు.

ప్రణాళిక మొత్తం పెట్టుబడి మారకుండా రంగముల పెట్టుబడులు సవరించడం ఎలా అన్నవిషయంపై ఉపసంఘములు ఆలోచించవలసి వుంటుంది.

నీటి ప్రతిపాదనలు, వాటిపై జాతీయ అభివృద్ధిమండలి వ్యాఖ్యలు ప్రణాళికా రచనలోని తదుపరి ఘట్టానికి ప్రాతిపదిక అవుతవి. 1966 మధ్యలో ప్రణాళికముసాయిదా స్థూల స్వరూపం తయారవుతుందని అశిస్తున్నారు.

నిత్యావసర వస్తువుల పరిశ్రమలలో ప్రభుత్వం 150 కోట్ల రూపాయలవరకు పెట్టుబడి పెట్టవచ్చునని మెమొరాండంలో ముసాయిదాలో పేర్కొనబడింది. అయితే ఇటువంటి సూచనలపై దీర్ఘ, సమగ్ర పరిశీలనలు అవసరమై వున్నవని అధికారవర్గాలు తెలియజేస్తున్నవి.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తమ ప్రసంగములో తమ లక్ష్యం సామ్యవాదస్థాపన అని అన్నారు. ప్రభుత్వ స్వామికరంగం విశేష వ్యాప్తి చెందవలెనన్నారు.

రాష్ట్రాల పెట్టుబడులు

జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రసంగిస్తూ ప్రణాళికపెట్టుబడిలో కేంద్రం బాధ్యత ఎంతవరకు వున్నది. రాష్ట్రాలు ఎంత సమకూర్చుకొంటే కేంద్రం అంత సమకూర్చే మొత్తం విరాటిమిటి అన్న విషయాలను రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇదమిత్థంగా తేల్చుకోవాలని కోరారు. ఇందుకు అవసరమైన వరిశీలనలు, దర్యాప్తులు సాగించాలన్నారు.

చతుర్థప్రణాళికకు అవసరమైన అదనపు నిధులు 3000 కోట్లు కేంద్రమే భరించలేదంటూ ప్రణాళికేతర కొత్తఖర్చుల భారం కూడా కొంత కేంద్రంపై వుంటుందన్న విషయం మరచిపోరాదన్నారు.

ప్రణాళికాసంఘం రాష్ట్రములకు వెళ్ళి మంత్రులతోను, అధికారులతోను సమాలోచనలు జరపాలని సూచించారు.

శాస్త్రి వివరణ

భారత అర్థికాభివృద్ధికి భారీ పరిశ్రమలే ఇకముందు కూడా వెన్నెముకగా వుంటుందని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఉక్కు, యంత్రములు ఇతోధికముగ ఉత్పత్తికావలసి వున్నవన్నారు. ప్రణాళికా లక్ష్యాలు వెరవేరేందుకు పాలనావ్యవస్థను మరింతగా సక్రమపరచవలె నన్నారు. ఎగుమతులు వృద్ధిచెయ్యాలని, ఇరిగేషన్, వరదనిరోధక కార్యక్రమాలలో కేంద్రము రాష్ట్రాల మధ్య సహకారం వృద్ధి చెందాలని కోరారు.

చైనా అణ్యస్త్ర పాటవపరీక్ష జరిపినప్పటికీ భారత్ శాంతిధ్వజమునే ఎగురవేయాలన్నారు. అయినా స్వాతంత్ర్య రక్షణకు, అఖండత్వ పరిరక్షణకు బలం సమకూర్చుకొని సతతం అప్రమత్తులమై వుండాలన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక మూడవ, నాల్గవ సంవత్సరములలో మొదటి రెండు సంవత్సరములలో కంటె అభివృద్ధి కాన వచ్చింది కాని అది అంత గొప్పదికాదన్నారు. ఇకనైనా ద్విగుణీకృతోత్సాహంతో పనిచెయ్యవలెనన్నారు.

వ్యవసాయ రంగంలో తక్షణఫలితాలిచ్చే కార్యక్రమాలను సాగించవలసిన ఆవశ్యకతను వివరించారు.

కొలంబో పథకం క్రింద శిక్షణ కార్యకలాపాలు
భారతదేశం ప్రధానపాత్ర: వార్షిక నివేదిక వివరాలు

కొలంబో, అక్టోబరు 27: **కొలంబోపథకం క్రిందికి వచ్చే రాజ్యాలలో శిక్షణ కార్యకలాపాలను నిర్వహించటంలో భారత్ కీలకమైన స్థానాన్ని ఆక్రమిస్తున్నది. ఈ ప్రాంతంలో భారత్ అధికసంఖ్యలో శిక్షణాస్థానాలను ఏర్పాటుచేసింది. 1963-64లో భారత్ 284 శిక్షణాస్థానాలను ఏర్పాటుచేసింది. ఇది మొత్తం శిక్షణస్థానాల్లో 77శాతం. దక్షిణ ఆసియా, ఆగ్నేయాసియాల్లో కొలంబోపథకం సాంకేతిక సహకారం తాలూకు వార్షికనివేదికలో ఈ విషయాలు వెల్లడిచేయబడినాయి.**

భారత్ ఎక్కువ నిష్పత్తిలో 63 శాతం మందిని — "బ్రైనిలను తీసుకున్నది. బ్రైనిలలో చాలామంది సింహళదేశానికి చెందినవారు, నేపాల్‌కు చెందినవారుకూడ ఉన్నారు.

ఏటా శిక్షణకు అందరికన్నా ఎక్కువ సంఖ్యలో బహుమతులను పుచ్చుకుంటున్న భారత్ ఈ ఏడాది రెండవస్థానానికి తగ్గింది. ఈ ఏడాది భారత్‌కు లభించిన బహుమతులు 693 మాత్రమే. ఇండోనీషియాకు 750 బహుమతులు లభించాయి.

నిపుణులను సమకూర్చటంలో కూడా భారత్ రెండవస్థానాన్ని సంపాదించింది. పరిశీలింపబడుతున్న సంవత్సరంలో భారత్ 106 మంది నిపుణులను సమకూర్చింది. అమెరికాకు 562 మంది నిపుణులను పంపింది.

కొలంబో పథకం అమలుచేయబడిన 14 సంవత్సరాలకాలంలో సాంకేతిక సహకారానికి 1810 లక్షల పౌండ్లు ఖర్చుచేయబడింది. 33,000 స్కాలర్లకు "బ్రైనిలు"కొలంబో పథకం క్రిందికి వచ్చే ఇతర రాజ్యాలకు వెళ్ళి శిక్షణ పొందారు. ఈ ప్రాంతంలో ఆసియాలో మనూరు 6,000 మంది నిపుణులు నివేదికలు: 7 కోట్ల పౌండ్లు ఖర్చుచేసే శిక్షణపరికరాలు, పరిశోధనాసామగ్రి ఈ ప్రాంతానికి సరఫరాచేయబడింది

ఈ ఏడాదిపెట్టిన మొత్తం ఖర్చు 364 లక్షలపౌండ్లు. ఇది గత ఆయిదేళ్ళలోని సగటు ఖర్చుకన్న 36 శాతం ఎక్కువ అని వార్షిక నివేదిక తెల్పింది.

కొలంబో పథకం రాజ్యాలలో సాంకేతిక సహకారం ఇంకా ఎక్కువకావలసిన అవసరాన్ని నివేదిక పేర్కొన్నది.

ద. రొడీషియా సమస్య
సరికొత్త చర్చలకు సమితిసంఘం ఆదేశం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 27 : దక్షిణ రోడీషియా స్వాతంత్ర్యం విషయమై బ్రిటిష్ ప్రభుత్వంతో సరికొత్త చర్చలకు యత్నించవలసిందిగా సమితి సర్వసమావేశం తాలూకు వలస వ్యవహారాల ప్రత్యేక సంఘం నేటిరాత్రి ఒక ప్రతినిధివర్గాన్ని ఆదేశించింది

దక్షిణ రొడీషియా తనకుతానై స్వాతంత్ర్యాన్ని ప్రకటించే పరిస్థితి కనబడుతున్నది ఈ పరిస్థితిలోని తీవ్రతను భద్రతా మండలి దృష్టికి తేవటానికి ఈసంఘం అంగీకరించింది.

ఈ సంఘం దక్షిణ రొడీషియాలోని పరిణామాలనట్ల తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చింది. ఈ విషయంలో బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం తీసుకోదలచిన చర్యను సంఘం సమర్థించింది.

సంఘం సభ్యులు బ్రిటిష్ ప్రతినిధి శ్రీ సిసిల్ ఈ కింగ్‌ను కలుసుకున్నప్పుడు ఆయన నేడు లండన్‌లో బ్రిటిష్ ప్రభుత్వం తరఫున ప్రకటింపబడిన ప్రకటనను చదివి వినిపించారు శ్రీ ఐయాన్ స్మిత్ ప్రభుత్వం తమంతట తాను స్వాతంత్ర్యాన్ని ప్రకటిస్తే అది బహిరంగ తిరుగుబాటుచర్య కాగలదని, తత్ఫలితంగా దక్షిణ రొడీషియా శ్వేతజాతీయుల ప్రభుత్వానికి వ్యతిరేకంగా బ్రిటన్ రాజకీయమైన, ఆర్థికమైన, దౌత్య సంబంధమైన చర్యలు తీసుకోవలసి ఉంటుందని ఈ ప్రకటనలో హెచ్చరింపబడింది.

తమదేశం ఒకరితో ప్రమేయం లేకుండా తనంతట తాను స్వాతంత్ర్యాన్ని ప్రకటించవలసివస్తే అందుకు బ్రిటిష్ ప్రభుత్వం యొక్క హెచ్చరికే ప్రధానకారణం కాగలదని దక్షిణ రొడీషియా ప్రధాని శ్రీ ఐయాన్ స్మిత్ అన్నట్టు పాలిటిక్సునుండి వార్త వచ్చింది.

బ్రిటన్ ఈ విధంగా బాధ్యతా రహితంగా ప్రవర్తించటం దక్షిణ రొడీషియా ప్రజలను మరింత సమైక్య పరిచిందని శ్రీ స్మిత్ పార్లమెంటులో అన్నారు.

శాస్త్రపరిశోధనలో ఫ్రాన్సు సహకరించే అవకాశం
ఫ్రెంచి మంత్రితో చాగ్లా మంతనాలు

పారిస్, అక్టోబరు 27:భారత విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ఫ్రెంచి శాస్త్రపరిశోధనామంత్రి శ్రీ జీన్ పాల్యూస్కిని కలుసుకుని ఆయనతో సాధారణ సాంస్కృతిక సహకార ఒప్పందం క్రిందకాని వేరుగా కాని ఫ్రాన్సు జాతీయపరిశోధనాసంఘం,భారత శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా సంఘం (సి. ఎస్. ఐ. ఆర్) ఒక సహకార ఒప్పందం చేసుకునే అవకాశాన్నిగూర్చి మాట్లాడారు.

శ్రీ చాగ్లావెంట భారత రాయబారి శ్రీ అలీ జవాద్‌జంగ్, సి,ఎస్.ఐ.ఆర్. డైరక్టరు-జనరల్ శ్రీ హుస్సేన్ జహీర్ ఉన్నారు.

భారత్‌లో ఒక జాతీయ జీవిత శాస్త్ర ప్రయోగశాలను నెలకొల్పటంలో, భారత విశ్వవిద్యాలయాల్లో గణిత విద్యాబోధనను, పరిశోధనను పటిష్టం చేయటంలో, శిక్షణా కళాశాలలకు ఉపాధ్యాయులను సమకూర్చటంలో లక్షణం సహకరించటం సాధ్యమని ఇద్దరుమంత్రులు సూత్రప్రాయంగా అంగీకరించారు. చర్చలకు ఖచ్చితమైన ప్రతిపాదనలను రచించటానికి వారు నిశ్చయించారు.

వీటిని మాసుకుని భారత్‌కు రావలసిందిగా శ్రీ చాగ్లా ఫ్రెంచిమంత్రిని ఆహ్వానించారు.

తర్వాత యునెస్కో డెప్యూటీ డైరెక్టర్-జనరల్ శ్రీ మాల్కమ్ అదిశేషయ్య యునెస్కో సిబ్బందిలోని భారతీయ సభ్యులను కలుసుకోవలసిందిగా శ్రీ చాగ్లాను ఆహ్వానించారు. అంతర్జాతీయ సేవకులుగా పనిచేస్తున్నప్పటికీ తమసంస్కృతియొక్క పునాదులను మర్చిపోరాదని శ్రీ చాగ్లా వారికి హితబోధ కావించారు.

నిన్న శ్రీ చాగ్లా ఫ్రెంచి సాంస్కృతిక మంత్రి శ్రీ ఆండ్రి మాల్రాక్స్‌ను కలుసుకుని సాంస్కృతిక ఒప్పందంయొక్క లక్ష్యాలనుగూర్చి స్థూలంగా చర్చించారు.

యునెస్కో కార్యనిర్వాహక మండలిలో ఆసియా, ఆఫ్రికాఖండాలకు నరియైన ప్రాతినిధ్యంయిచ్చే సమస్యనుగూర్చి చర్చించటానికి శ్రీ చాగ్లా నిన్నరాత్రి ఆఫ్రేషియా ప్రతినిధివర్గ నాయకులను సమావేశపరిచారు.

దీనిలో ఆసియాసభ్యులు ఆరుగురు ఉండాలని సమావేశభ్యులు అంగీకరించారు. ప్రస్తుతం ఆసియా సభ్యులు ముగ్గురు మాత్రం ఉంటున్నారు. ఆఫ్రికా సభ్యులు ఏడుగురు ఉండాలని నిశ్చయించారు. ఆసియా సభ్యులుగా భారత్, జపాన్, ఇరాన్, ఇరాక్, థాయ్‌లెండ్, పాకిస్తాన్ ప్రతినిధులను బలపరచటానికి ఆఫ్రేషియా ప్రతినిధివర్గ నాయకులు నిశ్చయించారు.

బి. ఎల్. మెహతా మృతి

బొంబాయి, అక్టోబరు 27 : అఖిలభారత భారీ గ్రామోద్యోగమండలి మాజీ అధ్యక్షులు శ్రీ బి. ఎల్. మెహతా తమ 73 వ యేట అంధేరీలోని తమ స్వగృహంలో మరణించారు.

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ ఆశ్వయుజ బ॥ నవమి 1964 సం॥ అక్టోబర్ 29 గురువారం రు॥ నవమి వ. 1-12; ఆశ్లేష వ. 12-13; వర్జ్యం రా. 12-0 ల 1-35 కు.

బ॥ దశమి అక్టోబర్ 30 శుక్రవారం రు॥ దశమి వ. 12-7; మఘ వ. 11-48; వర్జ్యం రా. 7-46 ల 9-22 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ ఆశ్వయుజ బ॥ నవమి
గురువారం

ప్రధాని హెచ్చరిక

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకన్నా మించి ఆహారధాన్యాలను విక్రయించే వర్తకులను అప్పటికప్పుడు విచారించి శిక్షించాలని ప్రధానమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి, మొన్న ముఖ్యమంత్రులు, ఆహార మంత్రుల సమావేశంలో చేసిన సూచన చాలా తీవ్రమైనదిగా వుంది అవినీతికి, అక్రమలాభార్జనకు పాల్పడే వర్తకులను శిక్షించరాదని ఎవరూ అనరుకాని, నేర విచారణకు ప్రత్యేకం జ్యుడిషియల్ మేజస్ట్రేట్లను నియమించి నేరస్థులను అప్పటికప్పుడు హడావిడిగా విచారించి శిక్షలు వేయాలని, సాక్ష్యులవిచారణ, సాక్ష్యం నమోదు విషయంలో ఆట్టే కాహూటం పెట్టుకోరాదని చెప్పడంవల్ల, న్యాయాన్యాయాలను సాకల్యంగా పరిశీలించకుండానే శిక్షిస్తారని, అమాయకులైనవారు కూడా హింసలపాలు కావలసి వస్తుందని వర్తకలోకం భయపడటం సహజం. ఈవరకే దేశరక్షణ నిబంధనలను వర్తింపచేయడంవల్ల, లైసెన్సింగ్ ఉత్తరువు క్రింద లేనిపోని నిర్బంధాలు విధించడంవల్ల ఆహార ధాన్యాల వర్తకులనేకులు బెదరిపోయి వ్యాపారంలో వెనుకంజ వేశారు. ఇప్పుడు ప్రధానమంత్రి సూచన అక్షరాలా అమలులోకి వస్తే, ఇంకా ఈ వ్యాపారంలో మిగిలివున్న వారుకూడా వ్యాపారంవిరమించుకోవడం, ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో ఈ చర్య సంకల్పించిందో ఆ ఉద్దేశ్యానికే విఘాతం కలగడం తప్పనిసరి.

ధరలను, ముఖ్యంగా ఆహార ధాన్యాల ధరలను, అదుపు చేయడం విషయంలో ప్రధానమంత్రి ఆదుర్దా, ఆందోళన అర్థం చేసుకోగలం. "కడచిన నాలుగునెలల్లోనూ ధరలు అదుపులోకి వస్తాయని, పరిస్థితి మెరుగవుతుందని ఆశించాను. కాని అలాంటిదేమీ జరగలేదు. వర్తకులు ప్రభుత్వంతో సహకరించ నిరాకరిస్తున్నారు. కాబట్టి ఈ పరిస్థితిలో కంట్రోలు, రేషనింగ్ తప్ప మార్గాంతరం లేదని" ఆయన అంటున్నారు. మూడు పంచవర్ష ప్రణాళికలు అమలైనతరువాత దేశంలో రేషనింగ్ కంట్రోలు తప్పనిసరని ప్రభుత్వం భావిస్తుంటే ఎవరూ చెప్పగలిగిందేమీ లేదు గాని, వర్తకుల సహాయ నిరాకరణ వల్లనే ఇవి అనివార్యమైనాయనడం సబబుగా కన్పించదు. వర్తకులు సహకరించడం లేదని ప్రభుత్వం అనుమానించడానికి దేశంలో నరిదోయినన్ని ఆహార ధాన్యాలున్నవని, వర్తకులు వాటిని దాచిపేసి ధరలు పెంచుతున్నారని ఒక అభిప్రాయం ఏర్పరుచుకోనడుస్తోంది. కడచిన పది, పన్నెండేండ్లుగా ఆహార ధాన్యాలు దాచి ధరలు పెంచని వర్తకులు ఇప్పుడు అమాంతం ఆ పని ఎందుకు చేస్తున్నారో అర్థంకాదు. అయినా దేశరక్షణ నిబంధనలక్రింద దొంగ నిల్వలను బయటికి లాగడానికి వర్తకులను కఠినంగా శిక్షించడానికి ప్రభుత్వం కావలసినంత అధికారం చేపట్టిందిగదా; న్యాయంగా వ్యాపారం చేస్తున్న వారి గిడ్డంగులపై దాడిచేయడం తప్పితే దొంగ నిల్వలను ఎన్ని లక్షలటన్నులు వెలికి లాగగలిగింది? అధికారంలో ఉన్నవారే ఆహారోత్పత్తి రెండవ ప్రణాళిక కాలం నాటికన్నా బాగా పడిపోయిందని, ఈ ఏడు గోధుమపంట 20 లక్షలటన్నులు పడిపోయిందని ఒకవంక చెబుతున్నారు. ఆహార-ధాన్యాలు చాలేట్లు లేకపోబట్టే, భారీ ఎత్తున విదేశాలనుండి బియ్యం, గోధుమ దిగుమతి చేస్తున్నారు. మరి ఏదోపుక్కలంగా ధాన్యాలు ఉండి వాటిని వర్తకులు దాచేస్తున్నట్లుగాచేసే ఆరోపణకు, వాస్తవ పరిస్థితి గురించి తామేచెబుతున్న మాటలకు సమన్వయంకుదిరేది ఎలా? దేశంలో ఆహారోత్పత్తి పడిపోవడం, జనాభా పెరగడం, దానికితోడు ద్రవ్యోల్బణం విశృంఖలంగా పెరిగిపోవడం ఈ పరిస్థితికి కారణమని గ్రహిస్తే ఈ గందరగోళం ఉండదు.

ఇప్పుడు పెద్దనగరాలలో, ఆ తరువాత పట్టణాలలో రేషనింగ్ పెట్టాలని ప్రధానమంత్రి అంటున్నారు. ఒక కనీస పరిమితి పొందనైనా ప్రజలకు ఆహార ధాన్యాలు సప్లయి అయి రేషనింగ్ జయప్రద మవాలంటే, (1) ప్రభుత్వం వద్ద తగినంత ధాన్యం నిల్వఉండాలి. ఇందుకు ఒకవైపు రైతులనుండి నిర్బంధంగా ధాన్య సేకరణ, మరోవైపు విదేశాలనుండి పెద్దఎత్తున దిగుమతులు అవసరం. (2) ధాన్యసేకరణకు, సేకరించిన ధాన్యాన్ని పంచడానికి విస్తృతమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని సృష్టించాలి. దేశవ్యాప్తంగా ఇలాంటి యంత్రాంగాన్ని సృష్టించినా పూర్వపు రేషనింగ్ కాలం అనుభవాన్నిబట్టి ఇది ఎంత సమర్థంగా పని చేస్తుందో చెప్పలేం. మళ్ళీ అధికారుల అవినీతికి కావలసినంత అవకాశ మేర్పడుతుంది. అటు రైతులలో అసంతృప్తి, అధికారులలో అవినీతిని పెంచడమే గాక ప్రజలకు చాలినంత సప్లయి చేయలేని రేషనింగ్ పద్ధతికి బహురాష్ట్రాల ముఖ్యమంత్రులు అయిష్టంగా ఉన్నారంటే కారణం ఇదే. పట్టణాలలో రేషనింగ్‌వల్ల పల్లెలలో ఆహార ధాన్యాలకు ఇబ్బంది తీరుతుందని ప్రధానమంత్రి ఆశిస్తున్నారు కాని, దొంగతనంగా పట్టణాలకు చేరవేయడం ఎక్కువై పల్లెలలో కూడా కొఱత ఏర్పడే ప్రమాదం ఉంటుంది.

కనుక రేషనింగ్ విషయంలో సాధకబాధకాలన్నీ ఇంకా సమగ్రంగాపరిశీలించడం ఏ ఏర్పాటు చేసినా ఇప్పటి పరిస్థితి మరింత అధ్వాన్నంకాకుండా చూడటం అవసరం.

న్యూఢిల్లీ, అక్టోబర్ 27: రైల్వే పని వారికి ప్రత్యేకంగా వేతనసంఘాన్ని నియమించాలని అఖిలభారత రైల్వే సమాఖ్య కోరింది.

రైల్వేలో సబ్సిడీ సౌకర్యంకల ఆహార ధాన్యపు దుకాణాలను ప్రవేశపెట్టాలనికూడా కోరింది.

ఈ సమాఖ్య ఇప్పటికి నాల్గు రోజులుగా సమావేశమౌతున్నది. నేటితో ఈ సమావేశం ముగిసింది.

4-వ ప్రణాళికలో వ్యవసాయానికి 4 వేలకోట్ల పైచిలుకు మదుపు

జాతీయాభివృద్ధిమండలి సమావేశంలో ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 27: నాల్గవ ప్రణాళికలో నీటివసరులకు ఖర్చుచేసేదానిని కూడా కలుపుకొని వ్యవసాయానికి మదుపుపెట్టేది 4000 కోట్ల రూపాయలకు మించుతుందని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు అశోకమెహతా జాతీయ అభివృద్ధి మండలికి తెలియజేశారు.

ఈ సొమ్మును సమకూర్చుకొనడమే కాక వ్యవసాయోత్పత్తిని అత్యధికం చేసుకొనేందుకు దానిని వినియోగించటము, ఆరీత్యా మనగ్రామసీమలలో, ప్రజాజీవనంలో ఒక ప్రాతిపదికమైన మార్పు తీసుకురావటము సాధ్యంకాగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

నాల్గవప్రణాళిక స్వరూపస్వభావాలగురించి శ్రీ మెహతా ఇంకా ఇట్లా అన్నారు: ఈ ప్రణాళిక మూడవప్రణాళికకు దాదాపు రెట్టింపు వుంటుంది. ఇంకోవిధంగా చెప్పాలంటే మొదట మూడుప్రణాళికలమొత్తం పైజుకు సమంగా వుంటుంది. ఇందులో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి నిర్ణయించుకొన్న లక్ష్యాలు మొదటి రెండు ప్రణాళికలలో సాధించదలపెట్టినదానికి సాధించినదానికి పదింతలు వున్నాయి. మనం చేయవలసినకృషి ఎంతో దీనివల్ల తెలియగలదు. ఈ బృహత్తర ప్రయత్నానికి మనం పూనుకునేందుకు అవకాశమిచ్చే పరిస్థితిని వచ్చే నిణ్ణర్హంలో మనం సృష్టించుకోవాలి. ఈ బృహత్ప్రయత్నంలో ప్రజలు సమధికంగా, ఉత్సాహంతో పాల్గొనాలంటే వారికి అత్యవసరమైన వాడకం వస్తువులు పుష్కలంగా లభించేటట్లు చేయాలి. ఆరోగ్య, విద్య, గృహసౌకర్యాలు కలుగజేయాలి. కాబట్టి వాటికి ఇందులో అధిక ప్రాధాన్యం ఇవ్వటమయింది. ఈరీత్యా ప్రణాళిక స్వరూపంలో పూర్వానికీ ఇప్పటికీ పెద్ద మార్పు మీరు చూడగలరు.

ఇంతచేసినా 1975 నాటికి ఉద్యోగావకాశాల కల్పనలోగాని, జీవనప్రమాణాభివృద్ధిలోగాని, స్వావలంబనమైన ఆర్థిక వ్యవస్థను సాధించటంలోనేమీ కనీసం తగినన్ని తిండిగింజలను సమకూర్చుటంలోగాని మన లక్ష్యాలను చేరుకోలేము. అందువల్లనే ఇప్పుడు ఈ ప్రణాళికకు పెడుతున్న మదుపు కనీస పక్షంగా కావలసినట్టిది.

పరాయి సహాయం

ఈ ప్రణాళికకు వచ్చే పరాయి సహాయం మూడవ ప్రణాళికకు వచ్చినంతే వుంటుందని అంచనా వేసుకొన్నాము: దాని వర్యవసానమేమిటంటే సాధన సంపదనుసమకూర్చుకోనే బాధ్యత దేశంమీదనే అత్యధికంగా వుండటం. విదేశీ సహాయం మన జాతీయాదాయంలో ఒక్కశాతం మాత్రమే వుండగలదు. మనపైగల బాధ్యతను మనం సక్రమంగా నిర్వర్తించలేకపోతే చిక్కుపాలైపోతాము.

మనకు కనిపిస్తున్న సాధనసంపద 10,500–11,500 కోట్ల మధ్యవుంది. ప్రభుత్వరంగంలో 15,500 కోట్లు ఖర్చుపెట్టాము. గట్టి కృషి, కట్టుదిట్టమైన పద్ధతులద్వారా మన సాధన సంపదలను పెంచుకోగలమని మా అభిప్రాయం. ఇదివరకు మనకు వున్నదానికీ, ఖర్చుపెట్టేదానికీగల తేడాను విదేశీ సహాయంతో భర్తీచేయయత్నిస్తూ వచ్చాము. ఇప్పుడు అట్లాకాదు. ఆ తేడానుకూడా మన కృషివల్లనే భర్తీ చేసుకోవాలి.

ఈపని అసాధ్యమని అనుకోనక్కరలేదు. మూడవ ప్రణాళికలోకూడా, ఇప్పటికంటే స్వల్పమైన ఆర్థిక వ్యవస్థతోనూ తక్కువ పెరుగుదలరేటుతోనూ, ఎన్నో చిక్కులతోనూ ఇంతకంటే ఎక్కువ సాధనసంపదను సమకూర్చుకోగలిగాము. రాష్ట్రాలే ఆ ప్రణాళికకు 610 కోట్లు సమకూర్చుతామన్నాయి. ఇప్పటికి 570 కోట్లు అయినా సమకూరి వుంటాయి. ఇంకా రెండు బడ్జెట్లు రావలసి వుంది. మొదట వాగ్దానంచేసిన మొత్తాన్నే కాక ఇంకా ఎక్కువనే సమకూర్చుకోగలమనటంలో నాకు సందేహంలేదు.

రాజ్యసభకు సంజీవరెడ్డి అభ్యర్థిత్వం

న్యూఢిల్లీ, అక్టోబరు 27: రాజ్యసభలో శ్రీ జె. సి. నాగిరెడ్డి రాజీనామావల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి జరుగనున్న ఉపఎన్నికకు కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు కేంద్ర ఉక్కు, గనులు మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించింది.

అణ్వస్త్రయుద్ధం జరిగితే

చెన్ యీ అభిప్రాయ పరంపరం

పారిస్, అక్టోబరు 27: అణ్వస్త్ర యుద్ధం జరిగితే ఆ యుద్ధంలోపాల్గొనేవన్నీ పక్షాలు నాశనం అయిపోతాయని. అయితే ఇట్లా రెండుతరాలను నాశనంచేయవచ్చుగాని, మూడోతరం లేని అయుద్ధాన్ని ప్రతిఘటిస్తుందని, అప్పుడు ప్రపంచంలో శాంతి ఏర్పడుతుందని చైనా విదేశాంగమంత్రి చెన్‌యీ "ఎల్–ఎక్స్‌ప్రెస్" అనే పత్రిక విలేఖరితో మాట్లాడుతూ అన్నారు.

"అణుబాంబుకు సంబంధించినంతవరకు నా అభిప్రాయం ఇది. ఆ బాంబుకు పెద్ద ప్రాముఖ్యం ఏమీలేదు. ఇప్పుడు మేము ఇట్లా భావిస్తున్నాము. ముందు గూడా అట్లానే భావిస్తాము. అందుకే చైనా అణ్వస్త్రాలను సమకూర్చు కోవాలని వాంఛిస్తున్నది" అని చెప్పారు.

అణ్వస్త్రయుద్ధం వస్తే యుద్ధంలో పాల్గొంటున్న అందరూ నాశనమైపోతారని, అయితే అమెరికన్ కోటీశ్వరులకు ప్రాణం అంటే అందరికన్నా ఎక్కువప్రియం అని శ్రీ చెన్ యీ అన్నారు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, అక్టోబర్ 27: డిసెంబరు వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	31.75
ముగింపు ధర	31.80

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, అక్టోబరు 28: భారత యూనిట్ ట్రస్ట్ యమినిట్‌ల అమ్మకపు ధర యూనిట్ ఒకటికి 10–45 రేపుగూడా యిదే ధర ఉంటుంది.

యుగోస్లావియాతో మంతనాలు

ఇందిరాగాంధి సంతృప్తి

బెల్‌గ్రేడ్, అక్టోబర్ 27: యుగోస్లావియా నాయకులతో తాను జరిపిన మంతనాలు సంతృప్తికరంగా కొనసాగినట్లు భారత సమాచార మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీనేడు ఇచ్చట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

బెల్‌గ్రేడ్‌లో మంతనాలు ముగించుకొని శ్రీమతి గాంధీ నేడు పారిస్‌కు బయలుదేరారు. ఆమెకు విమానాశ్రయంలో యుగోస్లావ్ సమాచార మంత్రి శ్రీ వింటర్ పాల్దర్, అధ్యక్షుడు టిటో ప్రతినిధి శ్రీ మిర్కో మిలుట్యూనోవిచ్, భారత రాయబారి శ్రీ మణి పీడ్కోలు ఇచ్చారు.

యుగోస్లావియాలో శ్రీమతి గాంధి అధ్యక్షుడు శ్రీ టిటోతోను, ఇతర యుగోస్లావ్ ప్రభుత్వనాయకులతోను మంతనాలు జరిపారు. ఈ మంతనాలలో అనేకసమస్యలు చర్చకు వచ్చాయి. రష్యాలో జరిగిన మార్పులు, చైనా అణ్వస్త్ర పరీక్షలను గురించి కూడా చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

అల్బేనియాలో తిరుగుబాటు

విఫలం అయినట్లు వార్త

ఎథెన్స్, అక్టోబర్ 27: ఇటీవల అల్బేనియాలో శ్రీ ఎన్‌వర్ హోక్జా ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఒక ప్రయత్నం జరిగిందిగాని, అది విఫలమైనట్లు ఇక్కడకు వస్తున్న శరణార్థులు తెల్పుతున్నారు.

ఈ తిరుగుబాటు విఫలం అయిన అనంతరం హోక్జా ప్రభుత్వం అనేకమంది పైనికోద్యోగులను ఉరి తీసినట్లుకూడా వీరు చెబుతున్నారు.

ఇప్పుడు అల్బేనియాలో పరమ భయంకరమైన దమననీతి కొనసాగుతున్నట్లు వీరు చెబుతున్న మాటల తెలుస్తున్నది.

భారత్-సింహళం చర్చలు పొడిగింపు

పౌరసత్వ రహితుల సమస్య పరిష్కారానికి ప్రధానమంత్రుల దృఢసంకల్పం

న్యూఢిల్లీ, అక్టోబరు 27: సింహళంలోని భారతీయ సంతతి భవిష్యత్తును గురించి భారత, సింహళాలమధ్య జరుగుతున్న చర్చల్లో క్లిష్టపరిస్థితి ఏర్పడ్డట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది. దీనిపై ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యీ సమస్య పరిష్కారానికి దృఢనిశ్చయంతో కృషి కొనసాగించేందుకు పూనుకొన్నారు. సింహళ ప్రధానిని, ఢిల్లీలో తన మకామును మరొక రోజు పొడుగించవలసినదిగా అభ్యర్థించారు. శ్రీమతి బండారనాయకే ఆ విధంగా ఉండటానికి అంగీకరించారు.

ఈ ప్రతిష్టంబనను విడగొట్టటానికి ప్రధానులు యిద్దరు రేపు చివరిసారి ప్రయత్నిస్తారని యీ అభిజ్ఞవర్గాల వారు తెలియజేశారు.

అధినాయక స్థాయిలో యీ ఉదయం గంటసేపుచర్చలు జరిపినప్పటికీ, ఉభయదేశాలు తమలో యిముడుచుకొనవలసిన పౌరస్వత్వ రహితుల సంఖ్యపై యీ రెండుదేశాల మధ్య పొడసూపిన అభిప్రాయభేదాలు సన్నగిల్లలేదని తెలుస్తున్నది.

ఈ పరిస్థితి కారణంగా బుధవారం కొలంబోకు బయలుదేరవలసిన శ్రీమతి బండారనాయకే, యిప్పుడిక గురువారంనాడు వెళ్ళారు.

ఢిల్లీలో మరొకరోజు ఉండవలసిందన్న శ్రీ శాస్త్రి అహ్వానాన్ని విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ యీ సాయంత్రం ఆమెకు అందజేశారు.

భారత ప్రధానమంత్రి యొక్క యీ అభ్యర్థన, భారత సింహళాల మధ్య దీరకాలంగా నలుగుతున్న యీ వివాదం అంతు తేల్చుకోటానికి ప్రయత్న లోపంచేయరాదనే ఆయనలోని తపనను వ్యక్తీకరిస్తున్నదని పరిశీలకులు చెప్తున్నారు.

రేపటి సమావేశంలో శ్రీ శాస్త్రి కొత్త ప్రతిపాదన ఏదైనా చేయనున్నదీ లేక, భారత ప్రతినిధి వర్గం యిదివరకే సూచించిన సూత్రాన్ని మరొకసారి పరిశీలించవలసినదిగా కేవలం కోరనున్నదీ స్పష్టంగా తెలియటం లేదు.

ఉభయ ప్రతినిధివర్గాల మధ్య నేడు ఏ విధమైన సమావేశంగానీ జరిగి ఉండలేదు. శ్రీ శాస్త్రి శ్రీమతి బండార నాయకేలకు యీ ఉదయం చర్చల్లో యీ ప్రతినిధివర్గాల్లోని వారి వారి మంత్రులు సహాయంగా ఉన్నారు. సాయంత్రం జరగవలసిన సమావేశం జరగలేదు.

గతనాలుగురోజులుగా జరుగుతున్న యీ సంప్రదింపుల్లో సింహళం, మొదటినుంచీ ప్రదర్శిస్తున్న వైఖరినుంచి ఏ మంతపెద్దగా కదలిరావటానికి సమ్మతించలేదని అభిజ్ఞవర్గాల వారు తెలియజేశారు. సింహళ పౌరస్వత్వం నిరాకరించబడినవారి 'గడ్డు సందర్భాలను' పరిశీలించటానికి సిద్ధమేనని సింహళం ఇంతకుముందు సూచించినూ అందరూ ఎరిగిందే అలాంటివారిసంఖ్య మహాఅయితేకొన్ని వేలుండవచ్చు. ఇంతవరకు 144,000 మందికి పికిమాత్రం సింహళ పౌరస్వత్వం లభించింది. ఉభయులూ అంగీకరించినదాని ప్రకారం, పౌరస్వత్వ రహితులు 791000 మంది ఉన్నారు.

శాస్త్రికి సిరిమావో విందు

న్యూఢిల్లీ, అక్టోబరు 27: సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే, ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి గౌరవార్థం, నేటిరాత్రి యిక్కడి అశోక హోటల్‌వద్ద విందుచేశారు.

ఈ విందుకు హాజరైన 90 మంది అతిథులలోను కాబినెట్‌మంత్రులు శ్రీ స్వరణ్ సింగ్, శ్రీ సుబ్రహ్మణ్యం, అశోక్ సేన్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ప్రభృతులు ఉన్నారు. సదరాను ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంగూడ హాజరైనారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, అక్టోబర్ 28: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	80/90
2. దస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	48/56
4. పసుపు	162/175
5. కందులు:	99/100
6. ఎర్రకందులు: (చిన్నవి)	92/96
7. పెసలు:	75.75/78.50
8. మినుములు	63/65
10. శనగలు	100/103
11. ఉలవలు	60/64
12. బెల్లము	65/75
13. మిరి	180/285
14. చింతపండు	82/90
15. ఉల్లిగడ్డ	35/46
16. గోధుమలు	140/150
17. ఎర్రగోధుమలు:	105/110
18. మక్క గోధుమలు	
19. కుసుమలు	78/80
20. నువ్వులు:	115/165
21. ఇలాతి పలుకు: చిన్నది	78/88
22. ఇలాతి పప్పు: పెద్ద ది	180/182
23. ఆముదాలు:	80/83
24. పత్తి గింజలు:	40/46
25. మంచినూనె(10కి.	20.50/20.75
26. పెద్ద కందిపప్పు	128/130
27. చిన్న కందిపప్పు:	125.00
28. మినపపప్పు:	81.50/85
29. పెసరపప్పు:	100.00
30. శనగపప్పు:	112/115
31. సిరిశనగపప్పు:	120.00
32. లంక పప్పు:	
33. ధనియాలు	270/300
34. ఇలాతికాయ.	57/70

వెండి మార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 28: సుముద్రాల రాములుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు: 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 247—00
2. వెండి 10 గ్రాములు రు. 2—53

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, అక్టోబరు 28:

వెండి కిలోగ్రాం	రు. 258.00
వెండి చిల్లరధర (10 గ్రాములు)	రు. 2.62

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు. 192.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా రు. 29.00

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరువత్తూరు	రు. 200.00

వేరుశెనగకాయలు

80 కిలోగ్రాం

బోల్డు	
సుపీరియర్	
కోజికోటా బి	రు. 76.00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్వీన్ యం. యస్.	రు. 51.00
ఆరోన్	రు. 50.00
రాజా	రు. 50.00

రైతులకు ఋణాలుగా రు. 30 లక్షల మంజూరు

జిల్లావారీ కేటాయింపు వివరాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 27: ఆయిల్ ఇంజన్లు, ఎలెక్ట్రిక్ మోటారుపంపు సెట్లు, కొనుగోలు నిమిత్తం వ్యవసాయదారులకు ఋణాలిచ్చే పథకంక్రింద రాష్ట్రంలోని వివిధజిల్లాలకు కలిపి రు. 30 లక్షలను క్రింది విధంగా ప్రభుత్వం మంజూరుచేసింది.

శ్రీకాకుళం రు. 127500, విశాఖ రు. 112500, తూ. గో. రు. 52500, ప. గో. రు. 67500, కృష్ణా రు. 105000, గుంటూరు రు. 11100, నెల్లూరు రు. 315000, కర్నూలు రు. 171000, అనంతపురం రు. 285000 కడప రు. 277500, హైదరాబాదు రు. 112500, నిజామాబాదు రు. 60 వేలు. మెదక్ రు. 112500, మహబూబ్‌నగరు రు. 187500, నలగొండ రు. 216000 వరంగల్లు రు. 111 వేలు, కరీంనగరు రు. 171 వేలు. ఖమ్మం రు. 82500, ఆదిలాబాదు రు. 45 వేలు.

ప్రణాళిక పెద్దదిగా మండక తప్పదు

జాతీయాభివృద్ధి మండలిలో అశోక్ మెహతా ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27: ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు అశోకమెహతా ఇవ్వాళ జాతీయాభివృద్ధిమండలిసమావేశంలోమాట్లాడుతూ నాల్గవప్రణాళిక పెద్దదిగావుండటం అవసరమనీ, అందులో కొన్ని చిక్కులున్నా తప్పదనీ అన్నారు.

ఈ ప్రణాళిక విజయవంతం కావాలంటే ఆర్థిక, సాంఘిక పరిపాలనారంగాలలో నియమప్రవర్తన అవసరమని ఆయన వక్కాణించారు. ఎదుటవున్న చిక్కులను నిర్లక్ష్యం చేయకూడదు. అట్లాగే ఇప్పటికి సాధించిన అభివృద్ధివికూడా తక్కువగా అంచనావేయరాదు. ప్రస్తుత ప్రణాళికలోనే ఆర్థికస్వావలంబన పుంజుకోవటం ప్రారంభించింది.

ప్రజల తక్షణ అవసరాలను వీలైనంత తక్కువగా తీర్చటానికి వీలుగా నాల్గవప్రణాళికను పూహించాము. వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. వాడకం వస్తువులు పుష్కలంగా లభించేటట్లు వాటి ఉత్పత్తికి నిర్బంధాలు చేయటమయింది. ఈ ప్రణాళికాకాలంలో లోటుబడ్జటుపద్ధతి వుండదు. అని శ్రీ మెహతా అన్నారు.

దినఫలం

29-10-1964 గురువారం

[శక సం॥ 1886 కార్తికమాసం 7]

మేషం:

(అశ్వి, భర, కృ 1 పా)

ఈదినం రాజకీయ వ్యవహారాల్లో అనుకూలతను సాధించగలరు. కుటుంబ వ్యవహారాల్లో కొంచెం శ్రమ కలుగుతుంది. వృత్తిలో స్వల్పాభివృద్ధిని సాధిస్తారు. నూతన విషయాలను తెల్సుకొంటారు. భరిన నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

వృషభం:

(కృ 2,3,4 పా, రోహి, మృ 1, 2పా)

ఈదినం వృత్తి వ్యాపారాలు అనుకూలంగానే ఉంటాయి. మీ స్వంత వ్యవహారాల్లో కంటే ఇతరుల విషయాలపట్ల ప్రయాస పెంచవలసి వస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలుమాత్రం ఇంకా అంత బాగా ఉండవు. కృత్తికా నక్షత్ర జాతకులకు సాయంత్రంనుంచి బాగుంటుంది.

మిథునం:

(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3పా)

ఈదినం ఉదయం జరిపే వ్యవహారాలు చాలా ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్య కారంగంలో ఖ్యాతి లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందగల సూచనలు ఉన్నాయి. ఆర్ద్రా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం:

(పున 4 పా, పుష్య, ఆశ్లే)

వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధిస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూల వర్తనమువించారు. కుటుంబ సంతోషం లభిస్తుంది. శుభకార్యాల విషయంలో కొంచెం అభివృద్ధి ఉండవచ్చును. ఆశ్లేష నక్షత్ర జాతకులకుమాత్రం అంత బాగా ఉండదు.

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈ దినం అన్ని వ్యవహారాల్లోనూ ఉదయం కంటే సాయంత్రం బాగా ఉంటుంది. ఉద్యోగంలో అధికారుల మన్నన లభిస్తుంది. ఆరోగ్యం అంత బాగా ఉండక పోవచ్చును. విలాస వస్తువులు కొంటారు. మఘ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనిపించిన అనుకూలత ఆఖరువరకు వుండదు. ముఖ్యమైన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. మీరు ఎంతో జాగ్రత్తగా ఉన్నా కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. ఉత్తరా నక్షత్ర జాతకులు మిక్కిలి జాగ్రత్తగా ఉండడం అవసరం.

తుల:

(చిత్త 3,4పా, స్వాతి, విశా 1,2,3పా)

ఈ దినం వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా ఫలించవచ్చును. కుభ కార్యాల విషయంలో అనుకూల వార్తలను వింటారు. చిత్తా నక్షత్ర జాతకులకు అంత బాగా ఉండదు.

వృశ్చికం:

(విశా 4 పా, అనూ, జ్యే)

ఈ దినం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మరుకుగా కొనసాగుతాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా విశ్వసించి వ్యవహరించడం మంచిది కాదు. అనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

ధనుస్సు:

(మూల, పూ పా, ఉషా 1 పా)

ఈ దినం కొన్ని చికాకులు కలిగేటట్లు కనిపించినా సాయంత్రానికి మాత్రం అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. అధికారుల వలన జరుగవలసిన పనులు కొంచెం శ్రమమీద నెరవేరుతాయి. పుణ్యకార్యాలు చేస్తారు. మూలా నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

మకరం:

(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)

ఈ దినం శుభాశుభ మిశ్రమంగా గడుస్తుంది. వృత్తి వ్యాపారాల్లో కొన్ని కార్యక్రమాలకు ఆటంకం కలిగినా కొన్ని వ్యవహారాలు ఆకస్మికంగా నెరవేరుతాయి. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు బాగా ఉండదు.

కుంభం:

(ధని 3, 4 పా, శత, పూభా 1, 2,3 పా)

ఈ దినం వృత్తిలో కొన్ని అవకాశాలు లభిస్తాయి. కాని వాటి వల్ల మీరు పూర్తి ప్రయోజనాన్ని పొందలేక పో

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

No. BAY/CN/3/1964 సవరణ

తేది 22-10-64 ఆంధ్ర పత్రికలో పై ప్రకటనలోని 4, 5 కాలములోని తేదీలు యీ క్రింది విధముగా సవరింపబడినవని గమనింప గోరడమైనది.

4. టెండర్లు సంపుటకు } 11-11-64 మధ్యాహ్నం 3 గంటలు
అవరు తేదీ

5. టెండర్లు తెరుచు } 11-11-64 మధ్యాహ్నం 3 గంటలు
తేదీ

ఈ ప్రకటనద్వారా లోగడ ప్రకటనలో పై అయిటముల తేదీలు రద్దు అయినట్లు భావించవలెను. ఇతర నిబంధనలు షరతులు మార్పుచెందక యథాప్రకారము వుండగలవు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
కన్‌స్ట్రక్షన్-బళ్ళారి.

తామరపు లిచెన్‌సా

సుప్రసిద్ధమైన
జర్మన్ నిపుణులు
ప్రతిపాదా డాక్టర్లు
సిఫారసు చేస్తారు:
ఈ క్రింది వాటికి విరుగుడుగా
అమోఘము అగు శీఘ్రనివారిణి

- పుళ్లు
- కాలివ్రేళ్ల మధ్యపాసిన పుళ్లు
- మడమవగుళ్లు
- ధాకలి గజ్జి
- మొటిమలు ఇంక ఇతర చర్మరోగములు

అసలు జర్మన్ మాత్రాన్ని అనువరించి
ఇండియాలో తిరిగే తయారు చేయబడును

ది డాలర్ కంపెనీ
337, శంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు-1
పెద్ద మెమిస్టుల అందరివద్ద లభింపగలదు

కోస్తాజిల్లాలో మురుగు పారుదల సౌకర్యాలు

రాష్ట్రప్రభుత్వంచే రు 1 కోటి 50 లక్షలు మంజూరు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 27: కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి జిల్లాల్లో జిల్లాకు రు 40లక్షుల చొప్పున మురుగు పారుదల ఏర్పాట్లకు రు 1కోటి 50 లక్షలు రాష్ట్ర ప్రభుత్వము మంజూరు చేసిందని అందులో నూటికి40వంతులు వచ్చే మార్చిలోపల నిగతా 60వంతులు తరువాత ఖర్చు చేయబడుతుందని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

శ్రీ సుబ్బారెడ్డి కృష్ణా, గోదావరి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వరద దెబ్బతిన్న ప్రాంతాలను చూసివచ్చారు. బుడమేరు, ఎర్రకాలవ, అమ్మిలేరు, ఎనుమదుర్రు మురుగు కాలువ ఇవన్నీ మామూలుకన్న ఒక పదింతలు హెచ్చునష్టాన్ని చేకూర్చినందువల్ల వెంటనే వరదనిరోధక కార్యక్రమానికి ప్రభుత్వము పూనుకున్నదని మంత్రి చెప్పారు.

మహబూబ్‌నగర్‌జిల్లాలో శంకర సముద్రం చెరువు, నరళాసాగర్‌కట్ట, సింగవట్టంచెరువు మరమ్మతు చేయబడతాయని, జూన్‌లోపల ఈ మరమ్మతులన్నీ పూర్తిచేయాలని తాము పుత్తూర్యులు ఇచ్చామనీ, తాము వెళ్లిచూచిన చోట్ల చెరువులుతెగి నష్టం సంభవించిందనీ చెరువులు మరమ్మతుకు పుత్తూర్యు చేయడమే గాక ఇవ్వాలే ఒకడివిజన్‌గూడా మంజూరు చేశామని చెప్పారు.

శ్రీ సుబ్బారెడ్డి ఇవాళ రాష్ట్రంలో నిర్మాణములోవున్న ప్రాజక్టులు ప్రగతిగూర్చి విద్యుచ్ఛక్తి, నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీర్లతో సమాలోచనలు చేశారు.

వెల్లూరుకు ప్లేగుభయం

ఎలుకలుపడిన వైనం: అధికారులముందు జాగ్రత్త

వెల్లూరు, అక్టోబరు 27: ఈ పట్నంలో 75 సంవత్సరాల తర్వాత మళ్లీ, ఉపద్రవ ప్లేగు వచ్చేభయం ఏర్పడింది.

అక్కడక్కడ ఈ వ్యాధిసోకిన ఎలుకలు చచ్చి పడిన వైనం మునిసిపల్ హెల్త్‌ఆఫీసరుకు తెలసింది. మండీలోనూ, మునిసిపల్ మార్కెట్లలోనూ శానిటరీ సిబ్బందికి అటువంటి ఎలుకలు కనిపించాయి.

మనుషులకు ఈ వ్యాధిసోకినట్లు ఇంకా ఎక్కడ తెలియలేదు.

ఎలుకల వంటిమీది 'రసి'ని గిండీ ఇన్‌స్టిట్యూట్‌కు పంపగా, అది ప్లేగేనని వారు పరీక్షించి నిర్ధారణచేశారు. స్థానికాధికారులు వెంటనే నివారణ నిరోధక చర్యలకు ఉపక్రమించారు. వెల్లూరు తాలూకా ప్లేగు భయానికి లోనైనట్లు ప్రకటించవలసిందిగా జిల్లాకలెక్టరును కోరారు.

విశ్వనాథ వారి సాహిత్య ఉపన్యాసాలు

హైదరాబాద్, అక్టోబర్ 27: ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యర్యాన కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ఇవాళనుంచి మూడురోజులపాటు పరిషత్ భవనములో సాహిత్యోపన్యాసాలు చేస్తారు. ఇవాళ సాయంత్రం 6-30 గంటలకు శ్రీ సత్యనారాయణ గారు కాళిదాస భవభూతులు గూర్చి ఉపన్యసిస్తారు. శ్రీ, బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతవహిస్తారు. 28 తేదీ సాయంత్రం 'కరుణ — శాంతరసములు' గూర్చి ప్రసంగిస్తారు. డా. దివాకర్ల వేంకటావధాని అధ్యక్షత వహిస్తారు. 29 సాయంత్రం 'రామాయణ మహాభారతము'లు గూర్చి ఉపన్యసిస్తారు. శ్రీ నూకల నరోత్తమరెడ్డి అధ్యక్షతవహిస్తారు.

చెఱువుల మరమ్మతు

3 కొత్త పి. డబ్ల్యు. డి. డివిజన్లు

హైదరాబాద్, అక్టోబరు 27: ఇటీవలి వరదలకు గండ్లు పడిన వందలాది చెరువులకు వెంటనే మరమ్మతులు కొనసాగించే నిమిత్తము మూడు ప్రత్యేక పి. డబ్ల్యు. డి. డివిజనులను ఏర్పాటుచేయాలని ప్రభుత్వము నిశ్చయించినట్లు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

ఇందులో ఒక ప్రత్యేక డివిజన్ మహబూబ్‌నగర్ జిల్లాకు, రెండవది గుంటూరుజిల్లాకు మూడవది కృష్ణా పశ్చిమ గోదావరిజిల్లాలకు ఏర్పాటు చేయబడుతాయి.

వచ్చేసంవత్సరం జూన్ నాటికల్లా గండ్లు పడిన అన్నిచెరువుల మరమ్మతులను పూర్తి చేయవలసిందిగా అందుకు సంబంధించిన ఉద్యోగు లందరికి తాము ఆదేశాలు పంపిస్తున్నట్లుకూడా శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

శ్రీ సుబ్బారెడ్డి కృష్ణా పశ్చిమగోదావరి, గుంటూరు మహబూబ్‌నగర్ జిల్లాల్లో పర్యటించి గతరాత్రి రాజధానికి చేరుకున్నారు. ఈ సంవత్సరం వరదలువల్ల నష్టం బాగా వాటిల్లినా ఈ వరదదెబ్బతిన్న జిల్లాల్లో పంటలు బాగా పండుగలవని ఆశిస్తున్నామన్నారు. అందువల్ల పంటల పరిస్థితి, దిగుబడి సంతృప్తికర మూనాపుంగడలవని చెప్పారు.

రెండవపంటకు నీరు వదలటం విషయమై మాట్లాడుతూ వరదదెబ్బ తిన్న ప్రాంతాలకు ప్రాముఖ్యం ఇవ్వబడుతుందనీ అయితే ఇది ఆ ప్రాంతాలలోని కాలవతాతులను బట్టి జరగగలదని పుంటుదన్నారు.

ఈ సంవత్సరం ప్రభుత్వం రెండులక్షల యకరాలకు రెండవపంటకు నీరు వదులుతుందని చెప్పారు. పూర్వం 1 లక్షా 10 వేల యకరాలకు మాత్రమే మా మూలుగా నీరు సరఫరా చేసేవారు.

పోపు ఢిల్లీకి వెళ్లక పోవచ్చు

వాటికన్‌సిటీ, అక్టోబరు 27: డిశంబరులో భారత్‌కువచ్చివస్తాడు పోప్‌పాల్ ఢిల్లీకి పోక పోవచ్చునని, బొంబాయిలో 24 వంటలు వుండితిరిగివెళ్ళవచ్చునని తెలియవస్తున్నది.

కుటుంబ కార్డులపై సప్లయి ప్రమాణం

వారంరోజుల్లో నిర్ణయం

మద్రాస్, అక్టోబరు27: కుటుంబ కార్డులు ఎప్పుడు ఇచ్చేది, వారానికి కుటుంబానికి ఎంత సరుకు ఇచ్చేది వారంరోజుల్లో నిర్ణయం కానున్నది. అప్పటికి బియ్యం నిల్వల పరిస్థితి స్పష్టంగా తేలగలదు.

ఊరిలోగా హోంగార్డులు కుటుంబాల వివరాలకు సేకరిస్తున్నారు. కుటుంబంలో ఎంత మంది వున్నారీ, కుటుంబ పెద్ద ఏ సహకార సంఘంలోనైనా సభ్యులుగావున్నారా లేదా యనే వివరాలను సేకరిస్తున్నారు.

ఒక్కొక్క దుకాణానికి 600 కార్డులను కేటాయించదలచారు. నగరములోని 4 లక్షల కుటుంబాలకు బియ్యం సరఫరా చేయడానికి 700 దుకాణాలు కావలసి వుంటుంది. సహకార సంఘాలలో సభ్యులైన కుటుంబాన్ని కార్డు మామూలుగా బియ్యం తీసుకునే సహకార సంఘానికి కేటాయిస్తారు.

తగినంత సరుకు నిల్వలు ఎర్పడేవరకు కుటుంబ సభ్యులతో నిమిత్తము లేకుండా కుటుంబానికి ఎన్నిబియ్యం యిచ్చేది చెప్పడం సాధ్యంగాదని అధికారవర్గాలవారు అంటున్నారు. మొదట్లో ఉజ్జాయింపుగా వారము, లేదా రెండు వారాలకు ఇస్తారు. కుటుంబానికి వారానికి 6 లీటర్లు చొప్పున ఇవ్వడానికి వీలులో 30 వేల బస్తాలవరకు వుండాలి. పూర్తిగా ఇవ్వాలంటే రోజుకు700నుంచి800 టన్నులు కావాలి. లైసెన్సువున్న వర్తకులు ఇవాళ బియ్యం అమ్మడం ప్రారంభించారు. ఒక్కొక్క వర్తకునికి 5 బస్తాలు చొప్పున సరఫరా చేస్తున్నారు. ఇందువలన టి. యు. సి. ఎస్, పౌర దుకాణాలపైన వత్తిడి కొంచెము తగ్గింది. చిల్లర దుకాణాలు ఎల్లా పని చేసేదీ గమనించి వారికి రోజువారీ కోటాను హెచ్చించదలచారు. వారు శివార్లు తాంబరం, పల్లవరం, తిరువత్తియ్యూర్, విల్లివాకము లలోకూడా బియ్యానికి కొరతగా వుంది.

తంజావూరు, తిరుచినాపల్లిజిల్లాలలో సహకారసంఘాల ద్వారా కొనుగోలు బాగా సాగుతోందనీ గతవారంలో తంజావూరు తిరుచినాపల్లి, దక్షిణఆర్కాట్ జిల్లాల్లో 2,80,000 బస్తాలు ఇచ్చేదు చేసినట్లు సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ వి.కె. అప్పందరాజన్ పత్రికా ప్రతినిధులతో చెప్పారు. తంజావూరులో 2 లక్షల బస్తాలు, తిరువిరాపల్లిలో 50 వేలు, దక్షిణ ఆర్కాటు జిల్లాలో 30 వేల బస్తాలను కొన్నారు.

మద్రాస్, అక్టోబరు 27: ప్రాథమిక పాఠశాలల్లో మాధ్యాహ్నిక భోజనపథకమును శాశ్వతంగా నేయాలని మద్రాస్ ప్రభుత్వము వారు నిశ్చయించారు.

పట్నాయక్‌పై ఆరోపణలు

కేంద్రసంస్థ దర్యాప్తు పూర్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 27: ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్‌పై వచ్చిన ఆరోపణలగురించి నాలుగునెలల క్రితం కేంద్ర దర్యాప్తుసంస్థ ప్రారంభించిన దర్యాప్తు పూర్తి అయిందనీ, ఇవేదిక గత వారాంతంలో దేశీయ వ్యవహారాలమంత్రి నందాకు అందిందనీ తెలిసింది.

ఈ నివేదికలోని అంశాలను చాలా రహస్యంగా వుంచుతున్నారు. అయినా శ్రీ పట్నాయక్‌ను వ్యతికూలంగానే అది వున్న సూచనలు కనిపించుతున్నాయి. ఇక దీనిపై ఏదైనా చర్య తీసుకోవలసినదే దేశీయవ్యవహారాలశాఖ జాగ్రత్తగా పరిశీలించినమీదటగాని తేలదు. చర్య తీసుకోవాలనే ప్రభుత్వం నిర్ణయించితే దాన్ని నియమించవలసి వుంటుందని విషయజ్ఞులు భావిస్తున్నారు. (ఐ. పీ. ఎ.)

ప్రేలుడు ప్రమాదం

హైదరాబాద్, అక్టోబరు 28: తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రాపురం తాలూకా వేదురుపాలెంలో సోమవారం, రాత్రి సంభవించిన ప్రేలుడు ప్రమాదములో శ్రీ బి. వదింతయ్య అనే కుమారెలకు కుడిముంజేతులు ఎగిరిపోయాయి. వది సంవత్సరాల బాలునకు స్వల్పముగా గాయాలు సంభవించాయి. సాయపడినవారిని చికిత్స నిమిత్తము కాకినాడ ఆస్పత్రికి చేర్చారు. ఈ సందర్భము ప్రేలుడు వస్తువులచట్టము క్రింద కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభమైంది.

మ్యూజిక్ అకాడమీ

మద్రాస్, అక్టోబర్ 28; సంగీత విద్వాన్ ఆలత్తూరు శ్రీ వి శివసుబ్రహ్మణ్య అయ్యర్‌ను మ్యూజిక్ అకాడమి 38 వ మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. మహాసభ డిసెంబర్ 23 నుండి జనవరి 3 వరకు జరుగుతాయి.

కంటెంజెన్సీ నిధి

మద్రాస్, అక్టోబర్ 27: ఆహార ధాన్యాల కొనుగోలు నిమిత్తము కంటెంజెన్సీ నిధిని రు 1 5 కోట్లనుండి రు 5 కోట్లకు హెచ్చించాలని గవర్నర్ నేను ఆర్డినెన్సు జారీ చేశారు.

550 మె. వా. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి:

నాల్గవ ప్రణాళిక ప్రారంభంలో సాధ్యం

మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడి: కొత్తగూడెంవద్ద 1966 మార్చికి మొదటి 60 మె. వా. యూనిట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 27: తృతీయ ప్రణాళిక కాలానికి నిర్దేశించిన 550 మె.వా.విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యాన్ని చతుర్థ ప్రణాళిక మొదటి ఏడాది మధ్యలో సాధించగలమని పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు విలేఖరులకు తెలియజేశారు.

"రామగుండం థర్మల్ పథకంపని విదేశీ సాంకేతిక నిపుణుని అభ్యంతరాల మూలంగా నిలిచిపోయింది. వారు ముఖ్యంగా ఎయిర్‌కూలింగ్ బిల్డింగు గురించి ప్రశ్నించారు. కాని శ్రీ కె. ఎల్. రావు ఇటీవల దీని అమర్చును ఆమోదించాక వారుకూడా నమ్మతించారు. ఇప్పుడు పని మళ్లీ మొదలయింది."

"కొత్తగూడెం విద్యుత్ ప్రాజక్టు అనుకున్న ప్రకారం సాగుతున్నది. మొదటి 60 మె. వా. యూనిట్ 1966 మార్చికి సిద్ధం కాగలదు. మిగతా మూడు యూనిట్లు క్రమంగా సెప్టెంబరు-డిసెంబరు నాటికి తయారు కాగలవు."

"గంటివాడవద్ద పని తృప్తికరంగా సాగుతున్నది. కాని తగు సామగ్రిలేక ఇతర పనులు కొద్దిగా మందగించాయి. ఈ సామగ్రి విదేశాలనుంచి రావాలి. అయినా 1966 ఆఖరుకు రెండో 60 మె. వా. యూనిట్లు సిద్ధం కాగలవు."

"రామగుండం స్థలాన్ని జపాన్ ఇంజనీర్లు త్వరలో చూస్తారు. అక్కడ 200 మె. వా. థర్మల్ కేంద్రం స్థాపనకు శ్రీ ధర్మతేజ పథకం చేసివున్నారు." అని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

కృష్ణాజిల్లాలో రెండవ పంటకు నీరు

290 వేల ఎకరాలకు సప్లయి చేయాలని అధికార్ల సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 27: కృష్ణా జిల్లాలో ధాన్యం, చెరకు, ప్రత్తి రెండవ పంటకు 290 వేల ఎకరాలకు నీటిని సరఫరా చేయాలని నిన్నసాయంకాలం ఇక్కడ జరిగిన పబ్లిక్‌వర్క్స్, రెవెన్యూ అధికారుల సమావేశంలో నిశ్చయించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ అంజద్ అలీజాన్ అధ్యక్షత వహించారు.

ఈ జిల్లాలో వరదబాధితులకు కేటాయించిన రు 6 లక్షలలోను, మొదటి వాయిదాగా మూడులక్షల రూపాయలను సొంత ఇళ్లు పోగొట్టుకున్నవారికి, నష్టపడ్డ వారికి యివ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గృహానికి రు 20 నుంచి రు 50 వరకు ఇస్తారు. జిల్లాలోని వరదనష్టం పరిస్థితిని గురించి సబ్‌కలెక్టర్లు వేడిక్కడ పరిశీలించారు.

హైద్రాబాద్ వార్తలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 27: ఆంధ్రప్రదేశ్ శాసనసభ నవంబరు 25 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు సమావేశమవుతుంది.

పొందూరు ఉపఎన్నికకు నామినేషనులు

హైదరాబాద్, అక్టో 28: శ్రీకాకుళము జిల్లా పొందూరు నియోజకవర్గమునుండి శాసనసభకు జరుగుతున్న ఉపఎన్నికలలో ముగ్గురు అభ్యర్థులు నామినేషనులు దాఖలు చేశారు.

అభ్యర్థులు: శ్రీ కాపేటి నారాయణ (స్వతంత్ర) శ్రీ కొత్తపల్లి నరసింహారావు (కాంగ్రెసు) శ్రీ కొన్ను సింహాచలం (ఇం.) ఉపసంహరణకు 29 వరకు వ్యవధివుంది. శ్రీ కొత్తపల్లి పున్నయ్య జిల్లాజడ్జిగా పనియుక్తులైనందున ఈ ఉపఎన్నిక అవసరం ఎర్పడింది.

ముఖ్యమంత్రికి వావిలాల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 27: రాష్ట్ర పాల్గవ ప్రణాళిక ప్రమాణము రు 700 లు గాక వెయ్యికోట్లవరకు వుండాలనీ అఖిలభారత స్థాయిలో పరిశీలించి అదాయం అందుకోవాలంటే రాష్ట్ర ప్రణాళిక ప్రమాణమును హెచ్చించడము అవసరమని ముఖ్యమంత్రికి సూచించారు.

చోదకుని మరణం

హైదరాబాద్, అక్టోబర్ 28: మెదకు జిల్లా, సదాశివపేట తాలూకాలో ఒంగలపల్లి గ్రామ సమీపంలో పాంథార్ విమానము బలవంతముగా కూలివందున పైలట్ చనిపోయాడు. పాంథార్ విమానము పొలాల్లో కూలివట్లు పోలీసు కానిస్టేబులు దర్యాప్తు సాగిస్తున్నట్లు ఇక్కడికి అందిన అధికార వర్తమానముద్వారా తెలుస్తోంది.

అమ్మకము

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ తాలూకా, చామర్ల కోటలో ఈస్టరన్ ట్రేడ్స్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషను అను పేరుతో నడుపబడుచున్న బోన్సు మిల్లు, పెంకులు మిల్లు వర్కు షాపు వర్కింగు కండిషనులో వున్నవి.

వివరములకు: చలికి వీర్రాజుగారు
పెద్దాపురం తాలూకా, కాట్రావులపల్లి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఆనకట్ట)

టెండరు నోటీసు నెం. 9/CC./64-65 తేది 23-10-64

ఈ క్రింద వివరించిన పనులకు ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు, కేంద్ర ప్రభుత్వము లేక మరే ఇతర రాష్ట్రములు దైనను 'ఎ' క్లాస్ కంట్రాక్టర్లుగా రిజిస్టరు అయిన కంట్రాక్టర్లవద్దనుండి సూపరింటెండింగు యింజనీరు, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నాగార్జునసాగర్ డాము, విజయపురి నార్తు, మిరియాలగూడ తాలూకా, నల్గొండ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ వారిచేత సీలువేసిన టెండర్లు 17-11-64 తేదీ సా॥ 4 గంటల వరకు అందుకొనబడి, అదే దినము సా॥ 4-15 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళు మరియు యితర డాక్యుమెంట్లు 5-11-1964 తేదీనుండి 16-11-1964 వరకు సెట్టుఒకటికి రు. 5-10 చెల్లించి, యీ క్రింది సంతకపుదారు యొక్క కార్యాలయమునుండి పని వేళలలో పొందవచ్చును.

వరుస నెం.	పని పేరు	డిపాజిట్టు చేయవలసిన ధరావతు సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలం	సంప్రదించుట
1.	ఫౌండేషన్ ఆఫ్ 273 ప్లాట్‌ఫారమ్స్ D/S ఆఫ్ బ్లాక్స్ 38 to 42 & అప్రోచ్ రోడ్స్.	రు. 4,500/-	1 నెల	K-2

కన్‌స్ట్రక్షన్ సర్కిల్ ఎన్. ఎస్. డామ్ } (సం) ఎం. గోపాలరావు, సూపరింటెండింగ్ ఇంజనీరు.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు

టెండరు నోటీసు

No. AA2/9753/64 Dt. 19-10-64

జియాలజి డిపార్టుమెంటు భవనము (క్రింది అంతస్తు) వరండాకు ఎన్‌క్లోజర్ ఏర్పాటుచేయుటకిగాను సీలువేయబడిన టెండర్లు రిజిస్ట్రారు, ఆంధ్రాయూనివర్శిటీ, వాల్తేరు వారిచే 12-11-64తేదీ సా॥ 4 గంటలవరకు అందుకొనబడును.

షెడ్యూళ్లు, స్పెసిఫికేషనులకు, వాని ఖరీదుకై రు. 4/- చెల్లించి రిజిస్ట్రారువారికి దరఖాస్తు పంపి పొందవచ్చును.

ఎ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంట్ రిజిస్ట్రార్ (అకౌంట్సు),
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

డాల్ఫ్

తయారీదారులు: జెఫ్రీ మ్యానర్స్ & కంపెనీ లిమిటెడ్



సక్రమ పద్ధతిన, యంత్రాలపై పలవిధములైన, మెరిరకం తాళాలు తయారుచేస్తున్న గోద్రెజ్ ఇప్పుడు మీ సైకిళ్ళను భద్రపరచుకొనడానికిగాను ప్రత్యేక రకమైన తాళం తయారు చేసింది.

గోద్రెజ్ పేటెంటెడ్ సైకిల్ తాళం
చిరకాలం మనగల సల్ల ఎనామెల్ పూత

సైకిళ్ళ తాళాలపై నామం గోద్రెజ్ లంగరు మార్కు శ్రద్ధగా చూసుకోండి

CL 1/ 2-62 (28 cm x 2) TEL.



సరి కొత్తగా

ఫ్లష్ మౌంటింగ్ స్టార్టర్

పుష్ బటన్‌తో నడపబడే పేరుపొందిన యల్‌టి-యల్‌కె స్టార్టర్, టైప్ యమ్. యఫ్ 1 స్టార్టర్, ఫ్లష్ మౌంటింగ్ కొరకు లభిస్తున్నది. దీనిపై పలర డైకాస్ట్ అల్యూమినియమ్‌తో ఆకర్షణంతముగా మెరుగుదిద్దబడి దీని మీద అమర్చబడినది కంట్రోల్ పేనల్స్ మీద, మెషీన్ టూల్స్ మెదలయిన వాటి మీద అమర్చడానికి ఇది చాలా చక్కగా సరిపడుతుంది

LK

స్విచ్‌గేర్ డివిజన్
లార్సెన్ & టూబ్రో లిమిటెడ్
బొంబాయి పి. ఒ. బాక్స్ 278.
మద్రాస్ పి. ఒ. బేగ్ 5247. • న్యూ ఢిల్లీ పి. ఒ. బాక్స్ 323.
కలకత్తా పి. ఒ. బాక్స్ 619.
బెంగుళూరు, ఎర్నాకులము, అహమదాబాద్, లక్నో, హైదరాబాద్, భోపాల్, పంజిమ్ మరియు మద్రాసులలో శాఖ.

SWT 206 TEL.

అధికారము పొందిన స్టాకిస్టులు: ఎక్రైట్ (సేల్స్), 16, బ్రాడ్వే, మద్రాసు-1; న్యూ ఈరా ఇంజనీరింగ్ కంపెనీ 1/11-డి ఎర్రబాలు చెట్టి వీధి, పి. ఓ. బాక్సు నెం. 1983, మద్రాస్-1, యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, సికందరాబాద్

నేడే కొనండి



బజాజ్ కేసీ

ఉపకరణములను

బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్
3/33 మౌంట్ రోడ్, మద్రాస్—
శివదెల్లి రోడ్, బెంగుళూరు—బిర్లా-కూర్ రోడ్, హైదరాబాద్.
తెల్లమైన బజాజ్ మన్నువులే కనండి
bajaj

heros' BE-186-TLMS

క్రీడారంగం

మైసూర్‌తో పోటీచేసే హైదరాబాద్ క్రికెట్ జట్టు

హైదరాబాదు, అక్టోబర్ 27: మైసూర్‌తో పోటీచేసే హైదరాబాదు క్రికెట్ జట్టు ఎన్నికైనట్లు

SGI
ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ క్రిట్ హౌస్, 4 ఎ ఫ్లోర్, దిన్‌షావాచా రోడ్, బొంబాయి-1.
మద్రాసు / పోర్టు బ్లయర్
m. v. 'అండమాన్'
నౌక పోర్టు బ్లయర్‌కు 31-10-64. తేదీన బయలుదేరును. నౌక ఎక్కు ఏర్పాట్లు ఉ॥8 గంటలకు నిష్ట క్వే యందు ప్రారంభమగును. ఉ.10 గంటలకు నౌక రేవు వదలును. ఇతర వివరాలకు వ్రాయండి. ఏజంట్లు: కే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో, 41, లింగి చెట్టి వీధి, మద్రాసు-1. ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

శ్రీ ఘులాం అహమ్మద్ ప్రకటించారు. శ్రీ ఎమ్.ఎల్. జయసింహ వైస్ ఛైర్మన్. హైదరాబాదు-మైసూరు రంజీ ట్రాఫీ పోటీ బెంగుళూరులో నవంబర్ 7, 8, 9 తేదీలలో జరుగుతుంది.

హైదరాబాద్‌జట్టులోకి కొత్తగా తీసుకొనబడినది మలా సలీంసలీం అల్ సెయింట్స్ హయ్యర్ సెకండరీస్కూలు విద్యార్థి. ఆంధ్ర రాష్ట్ర జూనియర్‌జట్టులో సభ్యత్వం వహించినవారు. లెగ్‌స్పిన్నర్ కలీం ఉల్‌హాస్థానంలో సలీంను తీసుకొన్నారు.

హైదరాబాద్‌జట్టు నివరమిది:

ఎమ్.ఎల్. జయసింహ (కెప్టెన్), అబిద్ అలీ, అబ్బాస్‌అలీబేగ్, వెంకటేష్, మహేంద్ర కుమార్, మజహర్‌అలీబేగ్, జయరామ్, హబీబ్ అహమ్మద్, గోవిందరాజ్, సుల్తాన్‌పలీం, ముష్టాక్.

సహాయఆటగాడు ఎహీద్‌యార్‌ఖాన్.

రిజర్వులు: ఎప్రికార్, అలీమోహన్.

సింప్సన్ సెంచరీ

కరాచీ, అక్టోబర్ 27: పాకిస్థాన్-ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్ పోటీలో నేడు (మూడవరోజున) ఆట ఆపుచేసేసరికి స్కోరు యిలా వుంది:

పాకిస్థాన్: మొదటి ఇన్నింగ్స్ 414.

ఆస్ట్రేలియా: మొదటిఇన్నింగ్స్ 352.

సింప్సన్-153, లారీ-7, బర్జ్-5-4, ఎక్స్‌ట్రాలు 27, సయీద్ అహమ్మద్ 41 పరుగులకు మూడు వికెట్లు నష్టపరిచారు.

వికెట్లుపడిన తీరులు: 1-10, 2-78, 3-194, 4-228, 5-257, 6-315 7-315, 8-315, 9-320.

పాకిస్థాన్ రెండవ ఇన్నింగ్స్—ఒక వికెట్‌కు 28.

కర్నూలు పోలీసు ఆటల పోటీలు

రెండవ ప్లాటూన్‌కు ఛాంపియన్‌షిప్

కర్నూలు, అక్టోబరు 26. కర్నూలుజిల్లా పోలీసు ఆటలలో రెండవ ప్లాటూన్ ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసుకు ఛాంపియన్‌షిప్ వచ్చింది. జిల్లా పోలీసు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి అనంతపురం డి. ఐ. జి. సతి శ్రీమతి శకుంతల మహాప్రతి బహుమతులు పంచినారు.

క్రిందివారికి బహుమతులు లభించినవి. రివాల్వరు షూటింగు (1) సి. వి. నారాయణ రెడ్డి (2) సీతారామరెడ్డి 4×100 రిలే ఎ. ఆర్., (1) రెండవ ప్లాటూన్ (2) మూడవ ప్లాటూన్ 4×100 రిలే (1) పోలీసు ఆదోని డివిజన్ (2) కర్నూలు డివిజన్ హైజంప్ (1) ఆదినారాయణ (2) బసలింగప్ప లాంగ్‌జంప్, (1) హుసేన్‌ఖాన్ (2) మహమ్మద్ ఇస్మాయిల్ హాప్‌స్టెప్‌జంపు (1) మహమ్మదు ఇస్మాయిల్ (2) హుసేన్‌ఖాన్ 100 మీటర్లడాష్; (1) మహమ్మదు ఇస్మాయిల్ (2) హుస్సేన్‌ఖాన్ 200 మీటర్ల డాష్, (1) హుసేన్‌ఖాన్ (2) నాగేశ్వరరావు 400 మీటర్లు (1) నాగేశ్వరరావు 2) హుసేన్‌ఖాన్ 800 మీటర్లు (1) దానమియ్య (2) ఇక్బాల్ షాట్‌పుట్ (1) నాగేశ్వరరావు (2) చంద్రశేఖరరెడ్డి డిస్కస్‌త్రో, (1) చంద్రశేఖరరెడ్డి (2) హుస్సేన్‌ఖాన్ సైకిలురేస్ (1) సామ్యుల్ (2) రామచంద్రరావు. (స్వ. వి.)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం, అక్టోబరు 30

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం, 6-45 భక్తి రంజని 7-20 (విజయవాడనుండి రిలే) 7-45 సుబర్దనంగీత్: ఎం. ఆర్. గౌతమ్ 8-15 లలిత సంగీతం కె. లలిత 8-30 పి. చెల్లన్న.

మ. 11-45 (విజయవాడనుండి రిలే) 12-15 బి వలె 12-30 (విజయవాడ నుండి రిలే) 2-00 చిత్రసీమ 2-20 బడే గులాం అలీఖాన్.

సా. 6-00 స్థానిక వ్రకటనలు 6-20 బి వలె 7-30 ప్రసంగం (హిందీ) 7-45 బి వలె 9-30 సాహిత్యనందిని 9-45 పభాతరాత్రి: ఖయాల్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 ఎ వలె 12-15 లలిత సంగీతం: కె. లలిత 12-30 ఎ వలె 2-10 పి. చెల్లన్న.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వలె 6-20 గామస్థుల కార్యక్రమం 7-30 (విజయవాడనుండి రిలే) 7-45 (మద్రాస్‌నుండి రిలే) 8-55 ఎ వలె 9-15 లలితసంగీతం: 9-30 ఎ వలె 9-45 పురందరదాసు కృతులు: బి. వి. సీత 10-30 ఎ వలె 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 (హైదరాబాద్‌నుండి రిలే) 7-20 గాంధీ మార్గము 7-15 రామవరపు సుబ్బారావు: వీణ 8-15 (హైదరాబాద్‌నుండిరిలే)

మ. 11-30 రాష్ట్రగానం 11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 (గామస్థుల కార్యక్రమం 7-30 జయభేరి రూపకం 7-45 (మద్రాస్‌నుండిరిలే)9-30 హైదరాబాద్‌నుండి రిలే 9-45 రామవరపు సుబ్బారావు: వీణ 10-35 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 7-00 తుది ప్రాదేశిక 7-30 గాంధీ అంజలి 8-00 మధురగీతం.

మ. 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 హిందూస్థానీసంగీతం 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 ఉన్నత పాఠశాలలకు 2-45 పాఠశాలలకు (తెలుగు.)

సా. 5-30 ప్రసంగం (తమిళం) 5-40 నేదునూరి కృష్ణమూర్తి 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-30 రూపకం (తమిళం) 7-45 బి వలె 9-00 వాద్యగోష్ఠి 9-15 కదంబం 9-30 పెళ్లిపై 9-45 సంగీతామృతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీటర్లు)

ఉ. 6-45 ఎ వలె 7-15 సంగీత మంజరి 7-30 కారుకురుచి అరుణాచలం, నాదస్వరం.

(211.3, 41.90 మీ.)

మ. 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వలె 1-00 కూడర్ నిగష్టి 1-40 గీతమంజరి 2-00 మధుర గీతం 2-10 ఎ వలె.

(211.3, 60.98 మీ)

సా. 6-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-35 నేదునూరి కృష్ణమూర్తి 7-15 సంగీతమాల 7-30 జయభేరి రూపకం 7-45 ఎమ్. బాలమురళీకృష్ణ 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసారసమాప్తి.

ఆఖరి మెరుగు

శంఖు బ్రాండు
చేనేత రుమాళ్లు

నేతలో మేలైనవి; రకాలలో కొంత్రొత్తవి; నమూనాలలో రంగు రంగులవి; శంఖు బ్రాండు రుమాళ్లు ఆనుకరించవలసిన మంచి సరకులై యున్నవి. మా యితర తయారీలలో చేరినవి చీరలు మరియు బోర్డు

మొహమ్మద్ అబూబేకర్ అండ్ కంపెనీ
95, తంబుచెట్టి వీధి, మదరాసు-1.

84, తొట్టి వేర వీధి. మధుర
65/11.12. దిగువ రిక్షాపూర్ రోడ్డు శంకర్ దుర్గ
మెయిన్ రోడ్డు క్విలాను

"పదేళ్లక్రితము నీవు
నీ అర్ధాంగిని - నన్ను
చేపట్టినదినము
మరపురాని పుట్టము"



జ్ఞాపకం చేసుకోటానికి అభిమాన పాత్రమైన క్షణము హెర్క్యులిస్‌కే కాదు దాని స్వంత దారునికి కూడా వివాహపు పదియవ వార్షికోత్సవము!

మీరు హెర్క్యులిస్‌ను కొంటే, అది మీ జీవితపు భాగస్వామి అగును సంవత్సరాలు గడుస్తూన్న కొద్దీ మీ జీవితములో పరిస్థితులు మారుతాయి....ఉద్యోగంలో ప్రవృద్ధులు లభిస్తాయి. మీ పిల్లలు పెరిగి పెద్దవారౌతారు. పెండ్లిచేసికొని వేరొకచోట కాపురం పెడతారు. కాని మీ హెర్క్యులిస్ ఎప్పుడూ మీ దగ్గరే ఉంటుంది. ఎప్పుడూ మంచి పరిస్థితులలోనే ఉంటుంది.

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు - మద్రాసు 53

హెర్క్యులిస్
సైకిల్‌కంటె ఎక్కువైనది
జీవితకాలపు నేస్తము.

4WT TIC/H/2860



కొత్త విధంగా తయారైన
సన్‌లైట్
అధిక కాంతిగా ఉతుకుతుంది!

కొత్తవిధంగా తయారైన సన్‌లైట్‌కు వరకొత్త కాగితపు మూత; సుందరమైన కొత్త ఆకారంగలదు. అంతేగాక...దాని 'అధిక కాంతిగా ఉతికే శక్తి' ఉతుకుతుకునకూ మీ బట్టలను అతి కాంతిగా చేస్తుంది...

అధిక తెల్లగాను, అధిక కాంతిగాను ఉతుకుతుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

వెంకటేశ్వర నవల వెల: 1 రూ॥ కాపీలకు విజ్ఞాన సాహితి, 53, రంగరాజపురం రోడ్డు, మద్రాసు — 24....

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras: 29766, 29767 & 21747 Hyderabad: 42703.